మార్కెట్ చైర్మెన్‌ను నియమించాలని ఎమ్మెల్యే అడ్డగింత

నవతెలంగాణ-మిర్యాలగూడ

సీఎం కేసీఆర్ పుట్టినరోజు వేడుకల్లో మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావుకు నిరసన సెగ తగిలింది.మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ పదవిని ఎస్సీ సామాజిక వర్గానికి కేటాయించబడి 16 నెలలు గడుస్తున్న నేటి వరకు ఆ స్థానం భర్తీ చేయకుండా వివక్ష చూపుతున్నారని ఆరోపిస్తూ శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను ఎస్సీ సామాజిక వర్గం ప్రతినిధులు నిలదీశారు.ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు ఉబ్బపల్లి మధుకు మార్కెట్ చైర్మెన్ పదవి ఇవ్వాలంటూ నినాదాలు చేశారు.



అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి

1

శనివారం 18 ఫిబ్రవరి 2023

వినియోగదారుల మన్ననలు పొందాలి

- బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సామల రామిరెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

నేడు ఉన్న పోటీ ప్రపంచంలో వినియోగదారుల మన్ననలు పొంది సక్రమంగా వారికి సేవలు అందించినప్పుడే వ్యాపార అభివృద్ధి జరుగుతుందని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సామల రామిరెడ్డి అన్నారు.శుక్రవారం పట్టణంలోని లింగగిరిరోడ్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఇండియన్ మొబైల్ ఫోన్‌షాపును ఆయన ప్రారంభించి మాట్లాడారు.ఏ వ్యాపారమైన కస్టమర్లతో సక్రమ సంబంధాలు కలిగి ఉండాలన్నారు.మొబైల్‌షాప్‌లో వాడకం గురించి తెలియజేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది కూకడపు బాలకృష్ణ,మొబైల్ షాప్ యజమాని కామర్ల కిరణ్, జయ, నాగరాజు, సలీం, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టులతోనే దేశానికి భవిష్యత్తు

- మోడీ ప్రభుత్వం మతోన్మాదాన్ని పోషిస్తుంది
- తెలంగాణలో బీజేపీ ఆటలు సాగనివ్వం
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

నవతెలంగాణ -నల్లగొండ

కమ్యూనిస్టులతోనే దేశానికి భవిష్యత్తు అని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. వామపక్ష ప్రజాతంత్ర సంఘటనపై దృష్టి సారించి శాస్త్రీయ దృక్పథంతో ప్రజా పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఆ పార్టీ నల్గొండ జిల్లా విస్తృత సమావేశం శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎఫ్‌సీఐ పెద్ద బండ ఫంక్షన్ హాల్‌లో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు తుమ్మల వీరారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా తమ్మినేని మాట్లాడుతూ దేశవ్యాప్తంగా మితవాద ధోరణులు పెరుగుతున్నాయన్నారు. ప్రాంతీయ పార్టీల ధోరణులను అర్థం చేసుకోవడంలో విఫలమవుతున్నామని తెలిపారు. బీజేపీ





మతోన్మాదాన్ని పెంచిపోషిస్తోందన్నారు. లౌకిక శక్తులను కూడగట్టడంలో కాంగ్రెస్ విఫలమైందన్నారు.గ్రామీణ వ్యవసాయేతరులను సంఘటితం చేయాలన్నారు. నూతన విద్యావిధానానికి వ్యతిరేకంగా ప్రత్యామ్నాయ విద్యావిధానంపై దృష్టి సారించాలన్నారు. సాంస్కృతిక రంగం ఆలోచనా విధానంలో మార్పులు తీసుకు వచ్చేందుకు కృషి చేయాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో వామపక్ష ప్రజాతంత్ర సంఘటన నిర్మాణం ఆవశ్యకతను వివరించారు. సమస్యలపై ఐక్య పోరాటాలను విస్తృతం చేయాలని సూచించారు. బూర్జువా పక్షాలు శాశ్వత ప్రాతిపదికన ఏ అంశాన్ని అమలు చేయవని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజాసంఘాలను బలోపేతం చేసి స్థానిక ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఓట్లు, సీట్లు ఎన్నికలప్పుడే కానీ ప్రజా పోరాటాలు నిర్విరామంగా కొనసాగాలన్నారు. తెలంగాణలో బీజేపీ ఆటలు సాగనివ్వబోమన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలతో రాష్ట్రంలో బీజేపీ విషబీజాలు నాటుతోందని విమర్శించారు. ప్రజల మధ్య విద్వేషాలు పెంచే విధంగా వ్యవహరించడం బాధాకరమన్నారు. ప్రజలలో అనైక్యత సృష్టించి ఓట్ల రూపంలో మలుచుకోవడానికి వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ప్రజా సమస్యలను పక్కన పెట్టి మత విద్వేషాలు సృష్టించడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. భావోద్వేగాలు పెంచడం, సెంటిమెంట్ పెంచడం ఆధిపత్య భావజాలాన్ని పెంచి ప్రజలలో అనైక్యత సృష్టించి తెలంగాణ రాష్ట్రంలో పాగా వేయడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. ప్రతిఘటించి ప్రజల ఐక్యత కోసం లౌకిక ప్రజాస్వామ్యం కోసం కృషి చేయాలన్నారు. ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై



పోరాటాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో నెలకొన్న ప్రజా సమస్యలపై మార్చిలో దేశవ్యాప్తంగా ఉద్యమాలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఉద్యమాన్ని జయప్రదంగా నిర్వహించేందుకు పార్టీ శ్రేణులు సమయత్వం కావాలని పిలుపునిచ్చారు. జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ గత కార్యకలాపాల సమీక్షించి రాబోయే కాలంలో పార్టీ నిర్వర్తించే కర్తవ్యాలను వివరించారు. రబీ సీజన్‌లో వరి పంటను సేకరించడానికి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలన్నారు. కేంద్రాలలో



జరుగుతున్న అవకతవకలను పార్టీ శ్రేణులు ఎప్పటికప్పుడు పరిశీలించి రైతులకు మద్దతు ధర వచ్చే విధంగా చూడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో నిర్మాణంలో ఉన్న నల్లగొండ జిల్లా సాగునీటి ప్రాజెక్టులకు తగిన నిధులు కేటాయించలేదని, వాటి సత్వర పూర్తికి ఉద్యమం చేనున్నట్లు తెలిపారు. అర్హులైన పేదల ందరికీ ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇచ్చే విధంగా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశం ప్రారంభంలో ఇటీవల మరణించిన పార్టీ నాయకులకు నివాళి అర్పిస్తూ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. సమావేశంలో గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి శ్రీ రామ్ నాయక్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డబ్బికారు మల్లేష్, బండ శ్రీశైలం, కుస్ రెడ్డి నాగిరెడ్డి, సయ్యద్ హాశం, కందాల ప్రమీల, పాలడుగు ప్రభావతి, తదితరులు పాల్గొన్నారు.

అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన మహోన్నత వ్యక్తి కేసీఆర్

- తెచ్చిన తెలంగాణను దేశానికే తలమానికంగా నిలిపిండు
- విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి
- ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు
- రక్తదానం చేసిన మంత్రి, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు
- ఛాయా సోమేశ్వరాలయంలో మృత్యుంజయ హోమం

నవతెలంగాణ -నల్లగొండ

అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన మహోన్నత వ్యక్తి కేసీఆర్ అని విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను నల్లగొండలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై 70కేజీల భారీ కేక్ కట్ చేశారు. అనంతరం ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులతో కలిసి స్వయంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసి అన్ని వర్గాలను ఏకం చేసి రాష్ట్రాన్ని సాధించడంలో ఆయన కృషి మరువలేనిదని, తెచ్చిన తెలంగాణను నేడు దేశానికే తలమానికంగా నిలిపారని, సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్గా నిలిచిందన్నారు. ప్రజల విజ్ఞప్తులతో ఉద్యమ పార్టీని పూర్తి రాజకీయ పార్టీగా మార్చి నేడు దేశంలో పేదరికాన్ని, ఆకలిచావులు, ఆత్మహత్యలు, దారిద్రాన్ని పారద్రోలే సంకల్పంతో బీఆర్ఎస్ పార్టీ ముందుకు సాగుతుందన్నారు. దేశాన్ని ప్రగతి పథంలో నడిపేందుకు సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారన్నారు. అనితర సాధ్యమైన విజయాలను తన పద్ధతులలో ప్రజలకు చేరువ చేసిన ఘనత కేసీఆర్కే దక్కిందన్నారు. అంతకు ముందు రాష్ట్ర అర్చక సంఘం ఆధ్వర్యంలో పానగల్లోని ఛాయా సోమేశ్వరాలయంలో నిర్వహించిన మృత్యుంజయ హెూమంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుమారు 800 మందికి పైగా ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు రక్తదానం చేశారు. అనంతరం మొక్కలు నాటారు. కార్యక్రమంలో రాజ్య సభ సభ్యులు, జడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, బడుగుల లింగయ్యయాదవ్, ఎమ్మెల్యేలు రవీంద్రకుమార్, కంచర్ల భూపాల్‌రెడ్డి, నోముల భగత్, చిరుమర్తి లింగయ్య, కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, పైళ్ల శేఖర్‌రెడ్డి, నల్లమోతు భాస్కర్‌రావు , ఎమ్మెల్సీలు తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, కోటిరెడ్డి, నల్లగొండ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, వివిధ కార్పొరేషన్, మున్సిపల్ చైర్మెన్లు, వైస్ చైర్మెన్లు, ఎంపీపీలు,



జెడ్పీటీసీలు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, ఎంపీటీసీలు, సర్పంచులు, రైతు బంధు కమిటీలు, పార్టీ కమిటీలు అనుబంధ సంఘాలు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

పిల్లి రామరాజు ఆధ్వర్యంలో..

బీఆర్ఎస్ పార్టీ నల్గొండ టౌన్ ప్రెసిడెంట్, ఆర్కేఎస్ ఫౌండేషన్ చైర్మెన్, 8 వార్డ్ కౌన్సిలర్ పిల్లి రామరాజు యాదవ్ ఆధ్వర్యంలో స్కూల్ విద్యార్థుల సమక్షంలో క్యాంపు ఆఫీస్ లో సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా జరిపారు. మెగా రక్త దాన కార్యక్రమం నిర్వహించి కేక్ కట్ చేశారు. పట్టణంలోని150 రజక కుటుంబాలకి కరెంటు ఇస్త్రీ పెట్టెల ఉచితంగా పంపిణి చేశారు. అక్కలయిగూడెం స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు ప్లేట్, గ్లాస్ లను పంపిణి చేశారు. పోలీస్ కానిస్టేబుల్ ఈవెంట్స్ కి సెలెక్ట్ అయిన 250 మంది అభ్యర్థులకు షఉస్ పంపిణి చేశారు. నియోజకవర్గంలో 30 క్రికెట్ టీం క్రీడాకారులకి క్రికెట్ కిట్లు అందజేశారు. 20 టీంలకు వాలీబాల్ కిట్లు అందజేశారు. నిరుపేద రొక్కం సత్తి రెడ్డి కి సైకిల్ రిక్షాకి ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బషీరోద్దీన్, అభిద్, బుల్లెట్ స్వామి, చిలకరాజు చెన్నయ్య, చిక్కుల రాములు, జంజిరాల శేఖర్, అమంచి అంజయ్య, నాగిళ్ల యాదయ్య, జాన్ రెడ్డి, చిర్ర వెంకట్ రెడ్డి, ఆవుల జానయ్య యాదవ్, శ్రీధర్ రెడ్డి, బొడ్డుపల్లి రవి, బంగారి యాదవ్, కత్తుల లింగస్వామి, జింజిరాల యాదగిరి, నాగరాజు, నక్క వెంకటేశం, విక్రమ్ రెడ్డి, సాయినాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహిళలతో కలిసి కేక్ కట్ చేసిన చాడ కిషన్ రెడ్డి. ..

సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్రెడ్డి నల్లగొండలోని ఆయన నివాసం వద్ద మహిళలతో కలసి కేక్ కట్ చేశారు. గిరిజన మహిళలతో కలిసి నృత్యాలు చేసి సందడిగా గడిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ మాజీ ఎంపీపీ నారబోయిన భిక్షం, పోలె వెంటాద్రి, కట్టా శ్రీనివాస్, కంచర్ల శ్రవన్, ముక్కమల్ల వెంకన్న యాదవ్, నారీ నరసింహ, పోలోజు వెంకటాచారి, కర్నాటి మల్లేష్, గోనె వాసు రావు, సతీష్, అలుగుబెల్లి సైదిరెడ్డి, జిల్లపల్లి ఇంద్ర, ఆంజనేయులు, కొండాపురం అరుణ్, కొప్పు మహేష్, పాక సాయి తదితరులు ఉన్నారు.

గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలి



- సీఐటీయూ రాష్ట్రప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్

నవతెలంగాణ -వలిగొండ రూరల్

గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ అన్నారు. గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మికుల సమస్యల పరిష్కారంకోసం చేపట్టిన పాదయాత్ర శుక్రవారం యాదాద్రిభువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని మొగిలి పాక, వెల్వర్తి గ్రామాల్లో కొనసాగింది. వెల్వర్తి గ్రామంలో తూర్పుపల్లి సురేందర్ అధ్యక్షతన నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్నా 29 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసి 4లేబర్ కోడ్‌లు తెచ్చిందన్నారు. ఈ లేబర్ కోడ్ ల వల్ల గ్రామ పంచాయతీ సిబ్బంది కీ చట్టాలు వర్తించకుండా కుట్ర పన్నిందన్నారు. గ్రామపంచాయతీలో కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, 10 లక్షల ప్రమాద బీమా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ సిబ్బంది అత్యధికులు దళితులు, గిరిజనలు, బలహీన వర్గాలకు చెందిన పేద వర్గాలకు చెందిన వాళ్ళు ఉన్నారని వారికీ కనీస వేతనం ఇవ్వకుండా వారి శ్రమను ప్రభుత్వం దోచుకోవడం సిగ్గుచేటు అని విమర్శించారు. ప్రభుత్వం 4లేబర్ కోడ్ లు రద్దు చేసి కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, సిబ్బందికి ఉద్యోగభద్రత ఈఎస్ఐ, పీఎఫ్ కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం కేర్చిపల్లి, పులిగిల్ల గ్రామంలో పాదయాత్ర కొనసాగింది. ఈ కార్యక్రమంలో పాదయాత్ర బృందం గ్రామ



పంచాయతీ వర్కర్స్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు గ్యార పాండు, చాగంటి వెంకటయ్య, తునికి మహేష్, వినోద్ కుమార్, సుధాకర్ , సీఐటీయూ మండలనాయకులు. ఆర్ మల్లేశం, ఎస్ రాంచంద్రం, నాగేష్, ఉక్కుర్తి. స్వామి, శంకర్, కుమార్, నర్సింహా,



ముత్యాలు, ఎల్లమ్మయ్య, యాదయ్య,పుష్ప, హేమలత మరియు ప్రజాసంఘాలనాయకులు. సిరిపంగి. స్వామి, కందడి. సత్తిరెడ్డి, మెరుగు. వెంకటేష్, మొగిలిపాక గోపాల్, కలుకూరి ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూలో పలువురి చేరిక

గ్రామ పంచాయతీ సిబ్బంది పాదయాత్ర వెల్వర్తి గ్రామానికి విచ్చేసిన సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ సమక్షంలో వలిగొండ పట్టణ పారిశుధ్య కార్మికులు బీఆర్ఎస్‌కేవీ నుండ "సీఐటీయూలో చేరారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికుల హక్కుల కొరకు నిరంతరం పోరాటం చేస్తూ వారి హక్కులు సాధించడం కోసం సీఐటీయూ ముఖ్యమై న పాత్ర పోషిస్తున్నదన్నారు. చేరిన వారిలో పోలేపాక. రాములు, శ్రీరాములు, లలిత, రేణుక, లక్ష్మయ్య, ఎల్లంకి స్వామి, సాయిలు, నర్సింహా, లక్ష్మమ్మ,తదితరులు ఉన్నారు.

శివరాత్రి సందర్భంగా రాష్ట్రస్థాయి ఎడ్ల పందాలు

- ఎడ్లపోటీలకు ముస్తాబౌతున్న చింతపల్లి
- ఏర్పాట్లు పూర్తిచేసిన నిర్వాహకులు

నవతెలంగాణ-పెద్దవూర



మహాశివరాత్రి సందర్భంగా మండలంలోని చింతపల్లి గ్రామంలో దున్నఇద్దాద్దాసు జయంతి ఆరాధనోత్సవా లనుపురస్కరించుకుని నేటినుంచి మూడు రోజుల పాటు రాష్ట్రస్థాయి ఎడ్ల పందాలు నిర్వహిస్తున్నారు. దీనికి ఏర్పాట్లు నిర్వాహకులు పూర్తిచేశారు ఈపోటీలు న్యూకేటగిరి, జూనియర్ సైజు విభాగంలో నిర్వహిస్తున్నారు.న్యూ కేటగిరి విభాగంలో మొదటి బహుమతి రూ.50,000 లు దాత బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్‌కుమార్‌యాదవ్ ,రెండవ బహుమతి రూ.40,000 దాత పుట్లూరి రాజశేఖర్‌రెడ్డి,మూడవ బహుమతి రూ.30,000 పర్వేదుల సర్పంచ్ దందా మనోహరవరెడ్డి,నాలుగవ బహుమతి రూ.20,000 చింతపల్లి వాటర్ ప్లాంట్ నిర్వాహకులు చినపాక జానయ్య,ఐదవ బహుమతి రూ.10,000 బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మిట్టపల్లి శ్రీనివాస్ సహాయ సహకారాలు అందిస్తున్నారు.అలాగే జూనియర్ సైజ్ విభాగం మొదటి బహుమతి రూ.40,000 లు దాత బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కట్టెబోయిన గురువయ్య యాదవ్,రెండవ బహుమతి రూ.30వేలు, ఉపసర్పంచ్ కంసాని భారతి కొండలు,మూడవ బహుమతి రూ.20,000 శ్రీ ఆంజనేయ కంట చింతపల్లి, నాలుగవ బహుమతి రూ.15,000 ఎంపీటీసీ యడవల్లిదిలీప్‌రెడ్డి,ఐదవ బహుమతి రూ.10,000 లక్కాలింగారెడ్డి మాజీ ఆర్మీ బట్టుగూడెం వారు ప్రైజ్‌మనీ ప్రజెంటేషన్ ఇస్తున్నారు.ఈ పోటీలు ఫ్లేడ్ లైట్ల వెలుతురులో రాత్రి 11 గంటల వరకు నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు సర్పంచ్ సుంకిరెడ్డి సంజీవరెడ్డి ,ఎంపీటీసీ జటావత్ జ్యోతికృష్ణ, ఉపసర్పంచ్ కంసాని భారతి కొండలు,అబ్బాస్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మెన్ ఎస్‌కె.అబ్బాస్ తదితరులు తెలిపారు.

పల్లెప్రగతిని సమర్థవంతంగా అమలు చేయాలి

- కలెక్టర్ ఎస్ వెంకట్రావు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

పల్లెప్రగతి కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు చేయాలనికలెక్టర్ ఎస్.వెంకట్రావు అన్నారు.శుక్రవారం కలెక్టరేట్ నందు సూర్యాపేట రెవెన్యూ డివిజన్ సంబంధించిన 11 మండలాల ఎంపీడీవోలు, ఎంపీఒలు, ఏపీవోలు, టెక్నికల్ అసిస్టెంట్లు,పంచాయతీ సెక్రెటరీలతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పల్లె ప్రగతి కార్యక్రమాల అమలు సమర్థవంతంగా ఉండాలని తెలిపారు.జిల్లాలో నిర్మాణం పూర్తి కాకుండా ఇంకా ఒక్క వైకుంఠదామం కూడా మిగిలి ఉండకూడదన్నారు. మిగిలి ఉంటే ఎంపీడీఓ,ఎంపీవో, ఏఈ పీఆర్, పంచాయతీ కార్యదర్శి, సర్పంచులే బాధ్యులవుతారన్నారు.ఇంకా నిర్మాణం పూర్తికాని వైకుంఠదామాలు ఏమైనా ఉంటే వెంటనే వాటి నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశించారు.వైకుంఠదామాలను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలన్నారు. ప్రజల నుండి సహకారం లేనట్లయితే గ్రామసభలు పెట్టి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.జిల్లాలోని అన్ని సెగ్రిగేషన్ షెడ్లను 100 శాతం ఉపయోగంలోకి తీసుకురావాలన్నారు. సిస్టమాటిక్, సైంటిఫిక్ మ్యానర్‌లో వీటిని వినియోగించాలని పేర్కొన్నారు. జిల్లాలోని గ్రామపంచాయతీలలో ఇది ఎందుకు సాధ్యం కావడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇప్పటినుండి ప్రతి జీపీలోని సెగ్రిగేషన్‌షెడ్‌ను 100 శాతం వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు.అన్ని సెగ్రిగేషన్ షెడ్లలో వర్మి కంపోస్ట్ ఎరువు తయారు చేయాలని ఆదేశించారు.ఈ విషయంలో నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తీసుకుంటానని సూచించారు.ఉపాధి హామీ పనులకు లేబర్‌ను ఎక్కువ సంఖ్యలో మొబిలైజ్ చేయాలన్నారు.దీనిని ఎంపీడీవోలు ప్రతిరోజు పర్యవేక్షించాలన్నారు.ఏపీఓ, ఎంపీఓలు కూడా భాగస్వామ్యం కావాలని అన్నారు. ప్రతి సోమవారం ఉదయం గం.10.00 నుండి మధ్యాహ్నం గం.01.00 వరకు ప్రతి మండలకేంద్రంలోని



తహసీల్దార్ ఆఫీసులో కానీ,మండల పరిషత్తు ఆఫీసులో కానీ ప్రజావాణి కార్యక్రమంలో ఇంజనీరింగ్ అధికారులతో సహా అన్ని డిపార్ట్మెంటులకు సంబంధించిన మండల స్థాయి అధికారులు పాల్గొనాలన్నారు.తహసీల్దార్లు, ఎంపీడీఓలు వెబెక్స్‌లో లాగిన్ అయి ఉండాలన్నారు.యాప్ అందరూ మండల లెవెల్ ఆఫీసర్లు, పంచాయతీ కార్యదర్శులు,ఫీల్డ్ అసిస్టెంట్లు,సర్పంచులు డౌన్‌లోడ్ చేసుకుని సిద్ధంగా ఉండాలన్నారు. ప్రత్యేక సమావేశాలు వెబెక్స్ ద్వారా కూడా నిర్వహిస్తామన్నారు.ప్రభుత్వ లక్ష్యాలను గ్రామాలలో సక్రమంగా నెరవేర్చేందుకు మండల, గ్రామ అధికారులందరూ చిత్తశుద్ధితో పనిచేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఆర్‌డీప పీడీ కిరణ్‌కుమార్,జెడ్పీ సీఈఓ సురేష్, డీఎఫ్ ఓ సతీష్, మండల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

భారతీయ వైవిధ్యతను చాటి చెప్పిన 'పినాకిల్' విద్యార్థులు

నవతెలంగాణ-నేరేడుచర్ల



పట్టణంలోని పినాకిల్ పాఠశాల ఆధ్వర్యంలో మేరా భారత్ మహాన్, గ్రాండ్ పేరేంట్స్ కార్యక్రమాన్ని ఏ-1 ఫంక్షన్‌హాలులో శుక్రవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేశంలో కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు విభిన్న సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా విద్యార్థులు ప్రదర్శన నిర్వహించారు. అలాగే భారతీయ వైవిధ్యత ను భవిష్యత్ తరాలు అందుకోవల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందంటూ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. మానవత్వాన్ని ప్రదర్శించడమే అసలైన దేశ భక్తి అని చెప్పుకునే విధంగా విద్యార్థులు చాటి చెప్పారు.భారతీయతను కాపాడడమే తమ లక్ష్యమని చెప్పారు.మర్చిపోతున్న జ్ఞాపకాల గుండె సవ్వడిని తమ పలుకుల ద్వారా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పినాకిల్ విద్యాసంస్థ చైర్మెన్ మదార్ మాట్లాడుతూ పినాకిల్ పాఠశాల అక్షరాల జ్వాలాతోరణ మన్నారు.భారతదేశం యొక్క గొప్ప సాంస్కృతిక వారసత్వం ప్రసిద్ధి చెందిందన్నారు.చదువుల తల్లి ఒడిలోకి దేశాన్ని మేల్కొల్పినపుడు.. ప్రతి ఇండ్లూ ఓ నందనవనమవుతుందని ప్రతి ఊరూ ఓ ఆనంద భువనమవుతుందని.. పిల్లల బాల్యం కార్ఖానాలలో కరగనీయక చదువుల వైపు మళ్లించాలని సూచించారు.అనంతరం గ్రాండ్ పేరెంట్స్‌ను సన్మానించారు.ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు,తల్లిదండ్రులు, గ్రాండ్ పేరెంట్స్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రతిభా పరీక్ష



నవతెలంగాణ-నల్లగొండడెస్క్

విద్యార్థుల్లో దాగున్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రతిభ పరీక్షా నిర్వహించినట్లు దేవరకొండ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు, రమావత్ లక్ష్మణ్,బుడిగ వెంకటేశ్ అన్నారు. ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో దేవరకొండ మండలంలోని వివిధ ప్రభుత్వ ,ప్రైవేటు పాఠశాలలో శుక్రవారం విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ప్రతిభ పరీక్షలు నిర్వహించామన్నారు.త్వరలో పబ్లిక్ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థిని ,విద్యార్థులకు ఒక మార్గదర్శకంగా ఉంటుందని అన్నారు. సమస్యలపై పోరాడుతూనే విద్యార్థులకు ఉపయోగపడే విధంగా పరీక్షలు నిర్వహిస్తున్నామని, పరీక్షకు విద్యార్థులను మంచి స్పందన రావడం గర్వకారణం అన్నారు .రానున్న రోజులలో విద్యార్థులకు అభ్యున్నతికి ఉపయోగపడే పరీక్షలు మరెన్నో నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో నేనావత్ బాబులాల్, కుర్ర రాహుల్, ఎండి సుభాన్ ,అందుగుల రాజు, శ్రవణ్, చందు, తదితరులు పాల్గొన్నారు.

చైన్‌స్నాచర్ అరెస్టు

- బంగారు గొలుసు, సెల్‌ఫోన్ స్వాధీనం
- పట్టించిన యువకులకు సన్మానం

నవతెలంగాణ-మిర్యాలగూడ

వృద్ధురాలు మెడ నుంచి బంగారం గొలుసు లాక్కొని వెళ్లి పట్టబడ్డ దొంగను శుక్రవారం పోలీసులు అరెస్ట్ చేశారు.టూ టౌన్ సీఐ నిగిడాల సురేష్ తెలిపిన వివరాల ప్రకారం... హైదరాబాద్‌లోని యూసుఫ్ గూడకు చెందిన మహమ్మద్ ఇర్ఫాన్ చేడు అలవాట్లకు బానిసై దొంగతనాలకు అలవాటు పడ్డాడు.గురువారం పట్టణంలోని శాంతినగర్‌లో లీలమ్మ అనే వృద్ధురాలు మెడలో బంగారుగొలుసును లాక్కొని వెళ్తుండగా అటుగా వెళ్లే యువకులు మహ్మద్‌గౌస్, ఎండి ఫేహిమోద్దీన్ ధైర్యం చేసి ఆ దొంగను పట్టుకొని పోలీసులకు అపజెప్పారు.అతన్ని విచారించగా హైదరాబాద్‌లోని భవానినగర్, అబిడ్స్ రోడ్డు, కాచిగూడ,నారాయణగూడ, నార్సింగ్, రాజేంద్రనగర్, సైదాబాద్, హుమాయన్‌నగర్, నాంపల్లి, గచ్చిబౌలి, చిక్కడ పల్లి, జూబ్లీహిల్స్, రాయదుర్గంలలో పలు బైక్ దొంగతనాలకు, చైన్ స్నాచింగ్‌కు పాల్పడినట్టు అంగీకరించాడు.గత సెప్టెంబర్‌లో నిజామాబాద్ పోలీసులు అరెస్ట్ చేయుగా నార్సింగ్ పోలీసులు పీడీయాక్ట్ నమోద్వడంతో జైలుకు వెళ్లాడు.గత నెల 20న జైలు నుంచి బయటకు వచ్చాడు. ఇతని వద్ద 3 తులాల బంగారు గొలుసు, సెల్‌ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దొంగను పట్టించిన యువకులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ కృష్ణయ్య, హెడ్‌కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



యూరియా కోసం తప్పని తిప్పలు

నవతెలంగాణ-ఆత్మకూర్ఎస్

రైతు సంక్షేమం పేరుతో కొందరు పాదయాత్రలు రైతు రుణమాఫీలు, రైతుబంధులు, ఓసారి రంగానికి సబ్సిడీలు అంటూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒకప్పుడు ఉపన్యాసాలు చేస్తూ ఉన్నప్పటికీ యూరియా కోసం రైతులు పోరాటాలు తప్పడం లేదు.శుక్రవారం ఆత్మకూరు ఎస్ మండలం ఏపూర్, నెమ్మికల్ పీఏసీఎస్ కేంద్రంలో అగచాట్లు పడుతున్నారు.యూరియా సప్లైలో అంతరాయం ఏర్పడడం కారణంగా కొద్దిరోజులుగా యూరియా కోసం రైతులను ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.గతంలో కంటే ఏడాది యూరియా సప్లైలో కోత ఉండడం కారణంగా రైతులకు సరైన మోతాదులో దొరకడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులు సరిపడా యూరియా అందజేయాలని డిమాండ్ చేస్తున్నారు.


అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
2
శనివారం 18 ఫిబ్రవరి 2023

ఆల్ మేవ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్



ఆల్ మైనార్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన నల్గొండ జిల్లా క్యాలెండర్ ను సంఘం సభ్యులతో కలిసి విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి, నల్లగొండ శాసన సభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి దేవర కొండ శాసన సభ్యులు రవీంద్ర నాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ముజుబుద్దిన్, ప్రధాన కార్యదర్శి ఎం.ఎ నజీర్, అసోసియేట్ అధ్యక్షులు ఎండి ఆజామ్, ఉపాధ్యక్షుడు మహమ్మద్ జాఫర్, ప్రచార కార్యదర్శి మహమ్మద్ రియాజ్, తోసిఫ్, అఖిల్ హైమాద్, గౌస్, మహుముద్, ఫహీం తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-తిరుమలగిరిసాగర్



మండలంలోని ఎల్లాపురం గ్రామానికి చెందినబద్దెల నాగరాజు ఫర్టిలైజర్ షాపులో గుమస్తాగా పనిచేస్తూ ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదంలో మరణించాడు.శుక్రవారం అతని కుటుంబానికి కంపెనీ ఎంప్లాయిస్ ఫర్టిలైజర్ ప్రతినిధులు రూ. 50వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ సందర్భంగా కంపెనీ ఎంపాయిస్ ుటుంబసభ్యులకు ప్రగాఢ కూనుభూతి సంతాపం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎర్రం పాపిరెడ్డి,కొండమీది సైదయ్యయాదవ్,ముజ్జు మాలాద్రి,పాశం సత్యంరెడ్డి, కంచర్ల వెంకన్న, గజ్జల నాగార్జున్‌రెడ్డి, కొండవీటి అశోక్, జటావత్ సురేష్ తరిదులు పాల్గొన్నారు.

అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న అంతర్రాష్ట్ర నిందితుడు అరెస్ట్



- రూ. 55 లక్షల 284 కేజీల గంజాయి పట్టివేత
- ఒక కారు, మూడు సెల్ ఫోన్లు స్వాధీనం
- ఎస్పీ కె.అపూర్వ రావు

నవతెలంగాణ -నల్లగొండ

అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న తమిళనాడు రాష్ట్రానికి చెందిన అంతర్ రాష్ట్ర నిందితుడు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్పీ కె.అపూర్వరావు చెప్పారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈనెల 16న సాయంత్రం 6 గంటల సమయంలో పెద్దవూర పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా మాచర్ల ఆంధ్ర ప్రాంతం నుండి హైదరాబాద్ కు వెళ్తున్న ఒక హుందాయ్ వెర్డ కారు నెంబర్ టీఎస్74- ఏవీ-6800 గల కారు ఆపి తనిఖీ చేయగా గంజాయి ప్యాకెట్లు ఉన్నట్టు గుర్తించారు. 142 గంజాయి పాకెట్లను ఒక్కొక్కటి 2 కేజీలతో మొత్తం 284 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకొని అందులో ఉన్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించారు. తమిళనాడు రాష్ట్రం పెరియార్నగర్ శక్తి ఇల్లామ్ గ్రామానికి చెందిన శక్తితనిగైరాజ ఆంధ్రా ప్రాంతలోని రాజమండ్రి దగ్గర నర్సిపట్నంకి చెందిన తనకు పరిచయం ఉన్న వీర బాబు, కృష్ణ వద్ద నుండి ఒక్కొక్కటి 2 కిలోలు తూకం గల 142 గంజాయి పాకెట్లను కొనుక్కొని కారులో తీసుకెళు ుండగా రాజమండ్రి నుంచి తమిళనాడు వెళ్లే క్రమంలో బోలపల్లి టోల్‌ప్లాజా వద్ద ఆంధ్రప్రదేశ్ పోలీసులు అడ్డుకునేందుకు ప్రయత్నించగా స్లిప్ ఇచ్చి టోల్‌గేట్‌ను ఢీకొట్టి దారి మళ్లించి మాచర్ల మీదుగా నాగార్జునసాగర్‌లోకిప్రవేశించాడు. అప్రమత్తమైన



నాగార్జున సాగర్ పోలీసులు నాగార్జునసాగర్‌లో అడ్డుకునేందుకు ప్రయత్నించారు. వెంబడించి పెద్దవూర వద్ద పట్టుకుని142 గంజాయి పాకెట్లతో పాటు కారు, మూడు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. చాకచక్యంగా వ్యవహరించి గంజాయి రవాణా చేస్తున్న నిందితుడిని పట్టుకున్న పోలీసులను ఎస్పీ అభినందించారు. సమావేశంలో మిర్యాలగూడ డీఎస్పీ వెంకటగిరి,ఇన్‌స్పెక్టర్ నాగరాజు, పెద్దవూర ఎస్ఐ పచ్చిపాల పరమేష్, హెచ్‌సి శంకర్‌బాబు, పీసీ కిషన్, హెచ్‌జి మట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

శివరాత్రికి శివాలయాలు ముస్తాబు

- ఏర్పాటు పూర్తి చేసిన పాలకమండలి సభ్యులు
- దేవాలయాల వద్ద పోలీసులు భారీ బందోబస్తు



నవతెలంగాణ -నల్లగొండ

ఈ నెల 18న శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శివాలయాలు ముస్తాబయ్యాయి. దేవాలయ పాలకమండలి సభ్యులు విద్యుత్ కాంతులతో దేవాలయాలకు అందంగా అలంకరించారు. జిల్లా కేంద్రంలోని పానగల్లులో నెలకొన్న పచ్చల సోమేశ్వరాలయం ,ఛాయా సోమేశ్వర ఆలయం విద్యుత్ కాంతులతో అలంకరించారు. శివ రాత్రి పర్వదినం సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలిగించకుండా దేవస్థానం పాలకమండలి ప్రత్యేక క్యూలైన్లను ఏర్పాటు చేశారు .

పచ్చల సోమేశ్వరాలయం విశిష్టత. . .

11-12వ శతాబ్దంలో కుందూరు చోళులు రాజుల రాజధానిగా ఉండేది. ఇక్కడ కాకతీయులకు సామంతులైన కుందూరు చోళులు పచ్చల సోమేశ్వర ఆలయా సముదాన్ని నిర్మించారు .ఆలయం లోపల నంది చుట్టూ నాలుగు స్తంభాల మీద రామాయణ మహా భారతం, భాగవతం గాథలు చెక్క బడి ఉన్నాయి. స్వామివారి కింద పచ్చలుపొదగబడి ఉండటం వల్ల ఈ దేవాలయానికి పచ్చల సోమేశ్వరాలయం నామకరణం జరిగింది .

నేటి నుంచి శివరాత్రి పూజలు :ఆలయ చైర్మెన్ మహేష్

శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని నేటి నుండి 20 వరకు పచ్చల సోమేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్టు ఆలయ చైర్మెన్ తెలిపారు. శుక్రవారం కుంకుమార్చనలు, శనివారం శివరాత్రి పర్వదినం ఉదయం 4-30మొదలుకొని రాత్రి 10గంటల వరకు స్వామివారికి ఆకుపూజ అఖండ దీపారాధన ,రుద్రాభిషేకములు ,స్వామివారికి కళ్యాణ మహోత్సవం నిర్వహించనున్నట్టు తెలిపారు.19 న స్వామివారికి మంగళహారతులు మంత్రపుష్పం స్వామివారికి సుప్రభాత సేవ 20నఅగ్ని గుండాలు ,మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం జరుగుతుందని చైర్మన్ పేర్కొన్నారు .

ఛాయా సోమేశ్వర ఆలయం ప్రత్యేకత. . .

అతి ప్రాచీనమైన భారతదేశ చరిత్ర తెలిపే సాక్ష్యాలు ఎన్నో ఉన్నాయి. వందల ఏళ్ళ పాలించిన రాజులు వైభవాన్ని తెలిపే విశిష్టమైన నిర్మాణాలు దేశంలోని ప్రతిమూలలో వున్నాయి.అధునాతన టెక్నాలజీతో అద్భుతమైన శిల్పకళా నైపుణ్యంతో నిర్మించిన కట్టడాలు నేటి ఇంజినీర్లకు సవాలుగా విసురుతూనే ఉన్నాయి.అలాంటి ఆలయాలలో ప్రసిద్ధి చెందినది ఛాయా సోమేశ్వర ఆలయం.నల్లగొండ పట్టణంలోని ఈ దేవాలయంలో ఎల్లవేళలా ధ్వజస్తంభం నీడ దేవుడిపై పడుతూ ఉంటుంది.ఛాయా సోమేశ్వర ఆలయం ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి కెక్కింది.ఈ ఆలయంలో ప్రపంచంలో ఎక్కడా కనిపించని విశేషం గర్భాలయంలోని నీడ(ఛాయ)కప్పేయడం.ఈ ఆలయానికి ముఖ ద్వారం ముందు రెండు స్తంభాలుంటాయి. వాటి ద్వారా అన్ని వేళలా ఒకే నీడ పడుతుంది. వెలుతురు ఉన్నంతసేపూ ఆ నీడ కదలకుండా ఒకే స్థానంలో ఉండటం ఈ ఆలయం ప్రత్యేకత.మరో చిత్రమైన విషయం ఏమిటంటే ఆ నీడ ఏ వస్తువుదనే విషయం అంతు చిక్కదు.

సహకారంతో దేవాలయం అభివృద్ధి :చైర్మెన్ గంట్ల అనంతరెడ్డి



ఓజోఅగ్రికెర్ సహకారంతో పూర్వ దేవాలయాల ట్రస్ట్ సంయుక్త ఆ ద. ్ య ం ్ య ం లో రూ.20లక్షల వ్యయంతో దేవాలయంలో గార్డెనింగ్ ,భక్తుల క్యూ లైన్ కోసం స్టీల్ గ్రిల్స్ ఏర్పాటు చేశాం. శివరాత్రి రోజున ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేస్తాం. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం.

దేవాలయ వద్ద భారీ బందోబస్తు. డీఎస్పీ నర్సింహారెడ్డి

శివరాత్రి పర్వదిన సందర్భంగా దేవాలయాల వద్ద భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నాం. దేవాలయ వద్ద ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్న అక్కడ ఉన్న పోలీస్ శాఖకు సమాచారం అందించాలని కోరారు.

సీఎం కేసీఆర్ బడుగు,బలహీన వర్గాల అభివృద్ధి ప్రదాత



నవతెలంగాణ-పెద్దఅడిశర్లపల్లి

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు అలుపెరుగని పోరాట యోధుడని,ఆయన సారథ్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ప్రయాణిస్తుందని ఎంపీపీ వంగాల ప్రతాపరెడ్డి,పీఏసీఎస్ చైర్మెన్ వల్లపురెడ్డి అన్నారు.శుక్రవారం ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన సందర్భంగా మండల కేంద్రంలోని గాంధీచౌక్ వద్ద వారి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి తోటకూరి పరమేష్ యాదవ్,ఎంపీటీసీ బన్సీలాల్, సర్పంచ్ శివాజీ నాయక్, పీఏసీఎస్ వైస్‌చైర్మెన్ శిరసవాడ శ్రీనయ్య, నాయకులు ఎస్.లచ్చిరెడ్డి, నర్సింహ, సుధాకర్‌రెడ్డి,టి. మణిపాల్‌రెడ్డి,చంద్రునాయక్,రమేష్‌నాయక్,జి. శ్రీనివాస్,బి. మహేందర్, శ్రీనునాయక్, కొండల్‌యాదవ్, జానారెడ్డి, సుధాకర్‌గౌడ్ పాల్గొన్నారు.

నాగార్జునసాగర్ : నందికొండ మున్సిపాలిటీ స్థానిక కౌన్సిలర్ల ఆధ్వర్యంలో కమలా నెహ్రూ దవాఖానలో ఉమ్మడి నల్గొండ జిల్లా ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి బాలింతలకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ



చేశారు.కేక్ కట్ చేసి సీఎం కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వెనిగండ్ల పీఏసీఎస్ చైర్మెన్ కె.వి రామారావు,తిరుమలగిరి ఎంపీపీ భగవాన్‌నాయక్,మన్నెం రంజిత్ యాదవ్,పెద్దవూర ఎంపీపీ ముఖ్య సలహాదారుడు సుందర్‌రెడ్డి, నందికొండ కౌన్సిలర్స్ ఈర్ల రామకృష్ణ, రమేష్‌జీ, మంగ్తానాయక్, ఆదాస్ నాగరాణి విక్రమ్,ఏబీఎస్ఎస్ పట్టణ అధ్యక్షుడు మోహన్ నాయక్,ఎస్సీ రాష్ట్ర నాయకులు ఆదాసు విక్రమ్, దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ భాను ప్రసాద్‌నాయక్,నాయకులు అల్లి పెద్దిరాజుయాదవ్, అంజి,శివ,రమణ, మల్లికార్జున్,రాజు,వీరయ్య ,సైదులు, తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి: మండలకేంద్రంలో బీఆర్ఎస్ మండలకమిటీ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ జన్మదినవేడుకలు ఘనంగా నిర్వహించారు.మండలకేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గుమ్మడపు నర్సింహారావు,పార్టీ ప్రధాన కార్యదర్శులు కోరే యాదయ్య, పచ్చిపాల రామాంజనేయులు, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు సర్దార్, సర్పంచులు జిల్లెల్ల యాదమ్మ సైదులు, అందుగుల కవిత యాదయ్య, బుషిపాక లీలా ప్రియా నగేష్, రాపోతు దేవేంద్ర సత్యనారాయణ , పిఏసిఎస్ డైరెక్టర్ బెల్లి సత్తయ్య , బీఆర్ఎస్ నాయకులు నాయిని శేఖర్‌రెడ్డి, సూదనబోయిన పర్వతాలు, యండి సలీం, సంగెపు గణేష్, గ్రామ శాఖ అధ్యక్షులు నాంపల్లి సత్తయ్య, బొల్లంపల్లి సుధీర్, భిక్షం, గంజి సంజీవ, పంగనూరి మల్లిఖార్జున్, పూల చక్రధర్, వెంకటయ్య, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

వేములపల్లి: మండలంలోని శెట్టిపాలెం గ్రామంలో కట్ట యూత్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు.మండల కేంద్రంలో మొక్కలు నాటారు.శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు నామిరెడ్డి కర్నాకర్‌రెడ్డి,జిల్లా నాయకులు కట్ట మల్లేష్‌గౌడ్, జెడ్పీటీసీ ఇరుగు మంగమ్మవెంకటయ్య, సర్పంచ్ లు మజ్జిగపు పద్మ సుధాకర్‌రెడ్డి, చీర మల్లయ్యయాదవ్,ఉపసర్పంచ్ కట్టమట్టమ్మ అవిరెడ్డిపద్మ శేఖర్‌రెడ్డి, నాగవల్లి శంకర్, పందిరి ప్రతాప్, ఉగ్గి మునీశ్వర్, గౌరు శ్రీనివాస్, కాట్రగడ్డ గోపాల్‌రావు, నక్క శేఖర్, పెద్దవంగ సైదులు, మజ్జిగపు వెంకట్‌రెడ్డి, కట్ట వినయ్, బొడ్డుసాయి, శిరస్సు సైదులు, చిరుమర్రి నాగయ్య, కొరదాల నగేష్ తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడరూరల్: మిర్యాలగూడలోని బాపూజీనగర్ ప్రభుత్వపాఠశాలలో సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ధీరావత్ హన్యా నాయక్, రమాబాయి, ప్రధానోపాధ్యాయులు నాగరాజు, టీచర్లు పాల్గొన్నారు.

మర్రిగూడ : మండలకేంద్రంలోని ప్రభుత్వాస్పత్రిలో కేసీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు.కేక్ కట్ చేసి, ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటి, రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి, మాల్ మార్కెట్ కమిటీ చైర్మెన్ దంటు జగదీశ్వర్, వైస్ ఎంపీపీ కట్కూరు వెంకటేశం, మాజీ ఎంపీపీ అనంతరాజు గౌడ్, రైతుబంధు సమితి కన్వీనర్ బచ్చు రామకృష్ణ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోటకూరి శంకర్, మర్రిగూడ సర్పంచ్ నల్ల యాదయ్య, వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.



చిట్యాల టౌన్: రాష్ట్ర ముఖ్యమంత్రికల్వకుంట్ల చంద్రశేఖర రావు గ69వ జన్మదిన సందర్భంగా చిట్యాల పట్టణ కేంద్రంలో స్థానిక కనకదుర్గమ్మ సెంటర్లో బీఆర్ఎస్ పార్టీ మండలం ,పట్టణ శాఖ ఆధ్వర్యంలో మున్సిపల్‌చైర్మెన్ కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొని జెడ్పిటిసి ఎంపిపి మండల పార్టీ అధ్యక్షులతో కలిసి కేక్‌కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ జడల అది మల్లయ్య, మండల అధ్యక్షులు ఆవుల ఐలయ్య , కొలను వెంకటేశం, సుంకరి యాదగిరి మున్సిపల్ వైస్ చైర్మెన్. కూరెళ్ళ లింగస్వామి, బెల్లి సత్తయ్య ,మెండే సైదులు,కోనేటి కృష్ణ, పందిరి రమేష్ ,పొన్నం లక్ష్మయ్య, జిట్ట చంద్రకాంత్ , ఎండి షకుర్ ,రుద్రవరం యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల మున్సిపాలిటీ కేంద్రంలోని కనకదుర్గ సెంటర్లో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినాన్ని నకిరేకల్ మాజీ శాసనసభ్యులు, ఉద్దీపన ఫౌండేషన్ చైర్మెన్ వేముల వీరేశం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కంచర్ల కృష్ణారెడ్డి, బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మెన్ పూజార్ల శంబయ్య తో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బట్టు ఐలేష్, కాటం వెంకటేశం, ఎద్దులపూడి కృష్ణ తదితరులు పాల్గొన్నారు

ప్రభుత్వం అందించే సబ్సిడీని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ- చింతపల్లి



ప్రభుత్వం అందించే సబ్సిడీని సద్వినియోగం చేసుకోవాలని మత్స్యకారుల పారిశ్రామిక సహకార సంఘం నల్గొండ జిల్లా ఏడీ వెంకయ్య అన్నారు.శుక్రవారం మండలంలోని కురుమేడి గ్రామంలో మత్స్యకారుల సహకార సంఘం కురుమేడులో నూతన సొసైటీ ఆధ్వర్యంలో వారికి ట్రైనింగ్ ఇచ్చి సభ్యత్వ నమోదు చేసుకున్నారు.ఈ సందర్భంగా ఏడీ వెంకటయ్య మాట్లాడారు.ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.మత్స్యకారులకు ఏమైనా జరిగితే వారి భార్య పిల్లలకు ప్రభుత్వం తరపున ఇన్సూరెన్స్ వస్తుందని తెలిపారు.అదే విధంగా సొసైటీ ఆధ్వర్యంలో ఇన్సూరెన్స్,సభ్యత్వం కలిగి ఉంటే వారి కుటుంబాలకు ప్రభుత్వం ఇచ్చే ఆర్థికసాయం లబ్ధిపొందుతారన్నారు.ఈ కార్యక్రమంలో మత్స్యకారుల సహకార సంఘం అధ్యక్షులు చేపూరి వెంకటేష్, ఉపాధ్యక్షుడు యాదయ్య, కార్యదర్శి పోలేమన్‌శేఖర్, తవిటి శ్రీను మాంకాల సత్తయ్య, భాస్కర్,కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగితే చర్యలు

నవతెలంగాణ-నాగార్జునసాగర్



బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగితే కఠిన చర్యలు తప్పవని విజయపురి నార్త్ ఎస్సై బి.రాంబాబు హెచ్చరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయపురి నార్త్ పోలీస్టేషన్ పరిధిలో ఇప్పటికే డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు చాలావరకు నమోదు చేశామని తెలిపారు.బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వ్యక్తులు,ప్రదేశాల గురించి స్థానికుల నుంచి సమాచారం సేకరించామన్నారు. ప్రతి రోజూ ఉదయం 11 నుంచి రాత్రి 10 గంటల వరకు ప్రత్యేక సిబ్బందితో మద్యం బాబులపై నిఘా పెంచామన్నారు. నందికొండలో యాత్రికులను,మహిళల భద్రతను దృష్టిలో పెట్టుకొని బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగే వారిపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు.మద్యం మత్తులో వాహనాలు నడిపి ప్రమాదాల బారినపడుతున్నారని తెలిపారు. మద్యం సేవించి పట్టుబడితే కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ ఇచ్చి కోర్టులో హాజరుపరుస్తామన్నారు.

ఆరోగ్యమిత్ర సంస్థతో ఒప్పందం

నవతెలంగాణ-మిర్యాలగూడ

కెయస్ ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ (యఫ్ఏసీ) డాక్టర్ భిక్షమయ్య ఆధ్వర్యంలో ఆరోగ్యమిత్ర సంస్థతో శుక్రవారం డిగ్రీ కళాశాల పరస్పర అవగాహనాఒప్పందం చేసుకున్నారు.పరస్పర అవగాహన ఒప్పందం పత్రాలపై సంతకాలు చేసి పరస్పరం మార్చుకున్నారు.ఈ. సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ భిక్షమయ్య మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు, ఎన్ఎస్‌ఎస్ వాలంటీర్స్ ఎక్కువ సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొని ఈ అవకాశాన్ని ఉపయోగించుకోని ఉద్యోగాలు పొందాలని కోరారు. ఆరోగ్య మిత్ర సీఈఓ డా. బి.నరేష్ మాట్లాడుతూ హెల్త్ కేర్ ఎడ్యుకేషన్,హెల్త్ కేర్ మార్కెటింగ్ కస్టమర్ రిలేషన్ షిప్ మేనేజ్‌మెంట్ వంటి మూడూ విభాగాలలో శిక్షణ పొంది ఇంటర్న్‌షిప్ అవకాశాలను ఉపయోగించికొని విద్యార్థులు రాణించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఐక్యూ ఏసీ



కోఆర్డినేటర్ ఈ.రాంరెడ్డి, ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎన్ కోటయ్య, యూనిట్ టు ప్రోగ్రాం ఆఫీసర్ జె.నరేందర్‌రెడ్డి,టీఎస్‌కేసీ కోఆర్డినేటర్ సునంధ,మెంటార్ శ్రావణి, ఉపన్యాసక ఉపన్యాస, ఉ వ న్యా న కేత ర సిబ్బంది పాల్గొన్నారు.



హెచ్చరిక బోర్డు ఏర్పాటు

- 'నవతెలంగాణ'వార్తా కథనానికి స్పందన

నాగార్జునసాగర్: 'నవతెలంగాణ' వార్తా కథనానికి సంబంధిత అధికారులు స్పందించారు. పైలాన్ కాలనీలోని శివాలయం వీఐపీ పుష్కర ఘాట్ వద్ద స్థానిక విజయపురి నార్త్ పోలీసులు శుక్రవారం హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు.గత వారంలో పుష్కరఘాట్‌లోస్నానానికి దిగి ముగ్గురు గల్లంతై చనిపోయిన విషయం విధితమే.ఈ తరహా ప్రమాదాలు చోటు చేసుకోకుండా నది ప్రవాహం అధికం,లోతైన ప్రాంతం లోనికి దిగినచో ప్రమాదం అంటూ హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు.విజయపురి నార్త్ ఎస్.ఐ రాంబాబు,హెడ్ కానిస్టేబుల్ శంకర్ బాబు, హోంగార్డు ప్రభు ఆధ్వర్యంలో హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు.

ప్రముఖ వ్యాపారవేత్త ఉప్పల శ్రీహరి మృతి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణకేంద్రంలోని ప్రముఖ వ్యాపారవేత్త,కాంగ్రెస్ మాజీ ఉపాధ్యక్షుడు ఉప్పల శ్రీహరి శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించారు.పట్టణ సమీపంలో గల హిందూస్తాన్ పెట్రోల్ బంకులో తన టూవీలర్ వాహనంలో పెట్రోల్ నింపుకోవడానికి



వెళ్లి తిరిగి రోడ్డు మీదకు వచ్చిన సమయంలో వెనక నుండి వస్తున్న లారీ ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందారు.మృతునికి ముగ్గురు కొడుకులు, ఒక కుమార్తె ఉంది.పట్టణంలో ప్రజలందరికీ సుపరిచితుడు కావడంతో అనేకమంది ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. సంతాపం ప్రకటించారు

లారీ యజమానుల సంఘం నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-హుజూర్‌నగర్

లారీ యజమానుల సంఘం నూతన కమిటీ ఎన్నిక శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.హుజూర్నగర్ లారీ ఓనర్స్ నూతన కమిటీ గౌరవాధ్యక్షుడుగా దొంతిరెడ్డి సంజీవరెడ్డి,అధ్యక్షుడిగా కోతి సంపత్‌రెడ్డి,కార్యదర్శిగా ఇంద్రారెడ్డి, ఉపాధ్యక్షునిగా ఆర్.శ్రీనివాస్, కోశాధికారిగా శ్రీనివాస రాజు, జాయింట్ సెక్రెటరీగా వెంకన్న ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో లారీ యజమానుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామినేని శ్రీనివాస్, ఉమ్మడి జిల్లా గౌరవ అధ్యక్షుడు పైడిమర్రి వెంకటనారాయణ, పెద్ది అంజయ్య తదితరులు పాల్గొన్నారు.





క్లాస్‌మేట్ కుటుంబానికి ఆర్థికచేయూత

నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్లలోని విద్యానగర్‌కు చెందిన దాసోజురమణాచారి అనారోగ్య సమస్యలతో ఇటీవల మృతి చెందారు.రమణాచారి భార్య సైతం నాలుగేండ్ల కింద మృతి చెందింది.వారికి ఒక కుమారుడు, ఒక కూతురు ఉన్నారు.తల్లిదండ్రులు సైతం మృతి చెందడంతో వారి కుటుంబ పరిస్థితి దృష్టిలో పెట్టుకొని రమణాచారితో పాటు 1980లో పదో తరగతి పూర్తి చేసిన అప్పటి తోటి విద్యార్థులు రూ.1,20,000 ఆ కుటుంబానికి శుక్రవారం అందించారు.ఈ కార్యక్రమంలో శ్రీ వాణి స్కూల్ ప్రిన్సిపాల్ కొనతం.సీతారాంరెడ్డి,కొనతం. నారాయణరెడ్డి, ప్రముఖ వ్యాపారి నోముల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

'కంటివెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-నేరేడుచర్ల

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్‌చైర్మెన్‌చందమళ్ళ జయబాబు కోరారు..శుక్రవారం మున్సిపాల్టీ పరిధిలో 07 వార్డు రామాపురంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ జయబాబు,వైస్‌చైర్మెన్ చల్లా శ్రీలతరెడ్డితో కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, వైద్యాధికారి నాగిని,బీఆర్ఎస్ నాయకులు పాశంలూకాస్,మామిడి వెంకన్న, కడమం చిజాన్, చరణ్,సురేష్,నవీన్,వార్డు ఆఫీసర్ నజీర్,వైద్య సిబ్బంది నర్సయ్య, ఏఎన్ఎం మమత,ఆశ వర్కర్లు విజయరాణి, ఆర్పీ సావిత్రి పాల్గొన్నారు.



అనాథలు, వృద్ధులకు అండగా ప్రభుత్వం

- కలెక్టర్ వెంకట్రావు

నవతెలంగాణ-చివ్వెంల

అనాథలు, వృద్ధులకు ప్రభుత్వం అండగా ఉంటుందని కలెక్టర్ వెంకట్రావు అన్నారు.శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టినరోజు సందర్భంగా దురాజ్‌పల్లిలోని ఆలేటి ఆటం అనాథాశ్రమం,వివేకానంద వృద్ధాశ్రమాలలో ఉన్న 70 మంది అనాథలకు అన్నదానం,72 మంది వృద్ధులకు బట్టలు,దుప్పట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని పురోగతిలో నడిపిస్తూ, అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందజేస్తూ, ప్రపంచ చూపు తెలంగాణ రాష్ట్రం వైపు చూసేలా పలు కార్యక్రమాలు చేస్తున్న కేసీఆర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని అన్నదానం, వస్త్రదానం చేశామన్నారు. ఆశ్రమాలలో ఏమైనా సమస్యలు ఉంటే జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. వృద్ధాశ్రమంలోని వృద్ధులు కంటి వెలుగు కార్యక్రమం కావాలని అడగగా కలెక్టర్ వెంటనే డీఎంహెచ్‌ఓ కోటాచలంతో మాట్లాడి సాయంత్రం నాలుగు గంటలకు కంటి వెలుగు కార్యక్రమం ఏర్పాటు చేసి వృద్ధుల కండ్లను పరిశీలించాలన్నారు.అనంతరం ఆలేటి అనాథాశ్రమంలో అనాథలతో కలిసి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ కిరణ్‌కుమార్, డీఎఫ్ఓ యాదయ్య శ్రీ లింగమంతులస్వామి ఆలయ కమిటీ చైర్మెన్ కోడి సైదులుయాదవ్, ఈవో కుశలయ్య ఆశ్రమ సిబ్బంది, వడ్డేపల్లి రాజు సిబ్బంది పాల్గొన్నారు.



మన ఎమ్మెల్యే, ఎంపీ తీరు పొద్దున్నే కుస్తీ రాత్రి దోస్తీ

నవతెలంగాణ-నేరేడుచర్ల

హుజూర్ నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి,నల్గొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి లు ప్రజల దృష్టిలో అధికార ప్రతిపక్ష పార్టీల నాయకుల లాగే ఒకరినొకరు విమర్శిస్తూ రాజకీయాలు చేస్తారు కానీ వారు పగలు కుస్తీ రాత్రికి దోస్తీలేనని వైఎస్ఆర్ టీపీ జిల్లా అధ్యక్షులు జల్లేపల్లి వెంకటేశ్వర్లు ఆరోపించారు.పట్టణంలో ఆయన శుక్రవారం విలేకర్లతో మాట్లాడారు.తెలంగాణ సాధన కోసం విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, కార్మికులు, కర్షకులు, కవులు, కళాకారులు ఇలా సబ్బండ వర్గాల ప్రజలు ఎంతోమంది పోరాడి సాధించుకున్న తెలంగాణ నేడు కష్టాల తెలంగాణగా మారిందన్నారు.కానీ కేసీఆర్ కుటుంబానికి మాత్రం బంగారు తెలంగాణ అయ్యిందన్నారు.వైఎస్సార్ ఆశయ సాధనకై తెలంగాణలో 3500 కిలోమీటర్లు పాదయాత్ర చేసి ప్రజల కష్టసుఖాలలో పాలుపంచుకుటున్న తమ అధ్యక్షురాలు వైఎస్.షర్మిలకు అడుగడుగునా అడ్డంకాలు సృష్టిస్తున్నారని ఆరోపించారు.డబ్బులు ఖర్చు పెట్టి ప్రజా ప్రతినిధులుగా ఎన్నికై అంతకంతకు దోచుకుంటూ దాచుకుంటున్నారని విమర్శించారు.అనంతరం పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మండలఅధ్యక్షుడు తురక శ్రీను, మండల ఇన్‌చార్జి మర్రి రవీందర్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి సుతారి శ్రీనివాస్, మఠంపల్లి మండలఅధ్యక్షుడు బలుసుపాటి రవి,పిన్నపురెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు మర్రి యశోధరెడ్డి పాల్గొన్నారు.

స్వపరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

మండల పరిషత్ ఆత్మకూరుఎస్ పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రజాప్రతినిధులుగా, అధికారులుగా, ఉపాధ్యాయులుగా మారి వారి పాత్రను పోషించారు.హెడ్‌మాస్టర్ జాహ్నవి, ఎమ్మెల్యేగా గీతాంజలి ,కలెక్టర్‌గా సంజన, డీఈవోగా శరణ్య,ఎంఈఓగా గౌతమి, సర్పంచ్‌గా వేణు,చైర్మెన్‌గా సౌజన్య, ఉపాధ్యాయులుగా మౌనిక, వీక్షిత, నవదీప్ ,గణిత, షణ్ముఖ, ప్రియా, మనోజ్, పావని, మైత్రి, శశాంక్, పీఈటీలుగా హేమంత్, కృపాచంద్, స్వీపర్‌గా అక్షిత్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.నాగభూషణం, ఉపాధ్యాయులు నాగలక్ష్మి, సంతోష్‌కుమార్, వనజ,ప్రభాకర్, యాదగిరి పాల్గొన్నారు.

రైతుల ఆటోమేటిక్ స్టాటర్లు తొలగించొద్దు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి

నవతెలంగాణ-నల్లగొండడెస్క్

వ్యవసాయ పంపుసెట్లకు ఆటోమేటిక్ స్టాటర్లను తొలగించాలనే రాష్ట్ర ప్రభు త్వ నిర్ణయాన్ని వెంటనే విరమించుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం సూర్యాపేట జిల్లా మునగాల మండలకేంద్రంలోని అమరవీరుల స్మారక భవనంలో పార్టీ మండల కమిటీ సమావేశం వీరబోయిన వెంకన్న అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే త్రీఫేస్ కరెంటు అందక రైతులు తిప్పలు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.విద్యుత్ ఎప్పుడొస్తుందో...ఎప్పుడు పోతుందో తెలియక రైతులు ఆందోళన చెందుతున్నారని చెప్పారు.దీంతో రైతులు బోరు బావుల వద్ద పగలనక రాత్రనక పడిగాపులు కాస్తున్నారని తెలిపారు.వేలాపాలా లేని విద్యుత్ కోతలతో సాగు చేసిన వరి పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు.24గంటల విద్యుత్‌ను నమ్ముకొని వేసంగిలో రైతాంగం విస్తృతంగా పంటలు సాగు చేశారని గుర్తు చేశారు.ప్రభుత్వ హామీలు అమలుకు నోచుకోవడం లేదని విమర్శించారు.పంటలపై వేల రూపాయల పెట్టుబడులు పెట్టి దివాలా తీసే పరిస్థితి దాపురించిందన్నారు.పొలాలు పొట్ట దశలో ఉన్న దశలో కోత లు విధించటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.ప్రస్తుతం పొట్టదశలో ఉన్న పొలాలకు మరింత నీరు అవసరమని చెప్పారు.ఈ క్రమంలో ఆటోమెటిక్ స్టాటర్లను తొలగిస్తామని హెచ్చరించడం సరికాదన్నారు.రైతులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించి ఆదుకోవాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బుర్రి శ్రీరాములు,మేదరమెట్ల వెంకటేశ్వర్‌రావు, జిల్లా కమిటీ సభ్యులు దేవర వెంకటరెడ్డి, మండల కార్యదర్శి చందాచంద్రయ్య, బచ్చలకూర స్వరాజ్యం,ఎస్‌కె సైదా,విజయలక్ష్మీ, దేశిరెడ్డి స్టాలిన్‌రెడ్డి, బి ఉపేందర్, బి.నాగయ్య, ఎం.గోపయ్య, ఎస్.పిచ్చయ్య, గోగినేని వెంకట్‌రెడ్డి, అనంతు గురవయ్య, డి.జ్యోతి,వెంకటకోటమ్మ బి.మంగయ్య, బి.కృష్ణారెడ్డి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మల్లు నాగార్జునరెడ్డి

జిల్లాలో ఆయిల్‌ఫామ్ పంట సాగు పెంచాలి

- రైతు వేదికల ద్వారా పంట సాగుపై అవగాహన కల్పించాలి
- కలెక్టర్ వెంకట్రావు

నవతెలంగాణ సూర్యాపేట కలెక్టరేట్



జిల్లాలో ఆయిల్‌ఫామ్ పంట సాగుపై ఉద్యాన, వ్యవసాయ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ ఎస్.వెంకట్రావు సూచించారు.శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులతో ఆయిల్‌ఫామ్, వరి పంట సాగుపై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నీటివనరులు గణనీయంగా పెరిగినందున ఒక నిర్దిష్టమైన ప్రణాళికతో అధికారులు ఆయిల్‌ఫామ్ పంట సాగు మరింత పెంచేందుకు ప్రత్యేక కృషి చేయాలని ఆదేశించారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆయిల్ ఫామ్ తోటల విస్తరణలక్ష్యాన్ని సకాలంలో పూర్తి చేయాలని సూచించారు.అలాగే ఉద్యాన, వ్యవసాయ అధికారులు నిరంతరం రైతులకు అందుబాటులో ఉండి రైతు వేదికల ద్వారా రైతులతో ఆయిల్‌ఫామ్ పంట సాగుపై క్లస్టర్ల వారీగా అవగాహన సమావేశాలు ఏర్పాటు చేసి పంటపై దృష్టి మళ్లించాలని సూచించారు.జిల్లాలో క్లస్టర్ల వారీగా ఉద్యాన, వ్యవసాయ పంట సాగు వివరాలను అందచేయాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలో 2500ఎకరాల విస్తీర్ణంలో పంటసాగు లక్ష్యం కాగా ఇప్పటివరకు 1452 ఎకరాలలో ఆయిల్‌ఫామ్ పంట సాగులో ఉందన్నారు.మిగతా 1048 ఎకరాలలో రైతులను గుర్తించి పంట సాగు కల్పించి లక్ష్యాన్ని పెంచుతామన్నారు.2023-24 సంవత్సరంలో 10 వేల ఎకరాల లక్ష్యానికి అనుకూలంగా ప్రణాళికలు సిద్ధం చేసి రైతు వేదికల ద్వారా రైతులకు ఆయిల్‌ఫామ్ పంటల సాగు , ప్రభుత్వ సబ్సిడీపై అవగాహన కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీఏఓ రామారావునాయక్, డీహెచ్‌ఓ శ్రీధర్‌గౌడ్, వ్యవసాయ అధికారులు సంధ్యారాణి, వాసు, జగ్గునాయక్, ఉద్యాన అధికారులు కె.జగన్, అనిత, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

దార్శనికుడు సీఎం కేసీఆర్

- అభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర కీలకం
- రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్



జిల్లా అభివృద్ధిలో ఐక్యతతో కలిసి పనిచేయాలని రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో సీఎం కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముందుగా కేక్ కట్ చేసి ఎంపీ బడుగు లింగయ్యయాదవ్, కలెక్టర్ ఎస్.వెంకట్రావు, ఎస్పీ రాజేంద్రప్రసాద్‌తో కలిసి మంత్రి పాల్గొని మొక్కలు నాటారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కలలు అందరూ కంటారు..కానీ వాటిని కొందరే నిజం చేసుకోగలరన్నారు. కోట్ల మంది తెలంగాణ ప్రజల ఆకాంక్ష ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం కలగని, 14 ఏండ్ల పాటు ఉద్యమించి సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని సాధించారన్నారు.ఆయన తొమ్మిదేండ్ల పాలనలో తెలంగాణ అభివృద్ధి దేశానికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు.అభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర ఎంతో ఉందని అభినందించారు.సాధించి తెచ్చుకున్న తెలంగాణ అన్ని రంగాలలో అనతికాలంలోనే ఊహించని చారిత్రక మార్పులను సాధించిందని తెలిపారు.ఆయన సంకల్పం, చిత్తశుద్ధి మూలంగానే ఇది సాధ్యమైందని స్పష్టం చేశారు.నాడు తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధితో దేశం తెలంగాణ వైపు చూస్తుందన్నారు.ప్రజల ఆకాంక్షలకు పెద్ద పీట వేసే సీఎం కేసీఆర్‌కు ఈ సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం వృద్ధులకు బట్టలు, దుప్పట్లు, వికలాంగులకు ట్రై సైకిల్స్‌తో పాటు మూడు చక్రాల మోపెడ్‌లను పంపిణీ చేశారు.అనంతరం కలెక్టరేట్ ఆవరణలో కలెక్టర్, ఎస్పీ, జిల్లా అధికారులతో కలిసి మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎస్.మోహన్‌రావు,జెడ్పీ సీఈఓ సురేష్, డీఎఫ్ఓ సతీష్,డీఆర్‌డీఏ పీడీ కిరణ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ రామానుజులరెడ్డి, డీడబ్ల్యూఓ జ్యోతిపద్మ, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బి.శిరీష, కలెక్టర్ ఏఓ వి.శ్రీదేవి,డీఎస్పీ నాగ భూషణం,డీపీఓ జానయ్య, జిల్లా అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

వికలాంగ సోదర సోదరీమణులకు ప్రభుత్వం చేయూత

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

జిల్లాలోని వికలాంగ సోదరి, సోదనమణులకు వయోవృద్ధుల సంక్షేమ శాఖ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక పునరావాస పథకం (2022-23) కింద సూర్యాపేట జిల్లాకు రూ.18 లక్షల విలువైన 31 యూనిట్స్‌ను కేటాయించామని డీడబ్ల్యూఓ జ్యోతిపద్మ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.జిల్లాలో 3 లక్షల యూనిట్,2 లక్షల యూనిట్,1 లక్ష యూనిట్లు కేటాయించి,జిల్లాలోని ప్రతి మండలానికి ప్రతి మున్సిపాలిటీకి రూ.50 వేల చొప్పున 28 మంజూరయ్యాయని పేర్కొన్నారు.వికలాంగ సోదర సోదరీమణులు ఆన్లైన్ వెబ్‌సైట్ https://tsob-mms.cgg.gov.in ద్వారా ఈ నెల 28 వరకు దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు.సదరం సర్టిఫికేట్ 40 శాతం అర్హత కలిగి ఉండాలి.గ్రామీణ ప్రాంత వాసులకు 150000 లోపు మరియు పట్టణ ప్రాంత వాసులకు 200000లోపు వార్షిక ఆదాయం కలిగి ఉండాలని తెలిపారు. సంబంధిత జిల్లా వైద్యాధికారి నుండి పొందిన సదరం సర్టిఫికెట్, నూతన ఆదాయ ధ్రువీకరణపత్రం, నివాస ధ్రువీకరణపత్రం, ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, వయస్సు ధ్రువీకరణ పత్రం, విద్యార్హత కలిగిన వారు విద్యార్హత ధ్రువీకరణ పత్రం, శిక్షణ పొందిన ధ్రువీకరణ పత్రం మొదలగునవి, మూడు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు,లీగల్ గార్డియన్‌షిప్ ధ్రువీకరణ పత్రాలను అందజేయాలని పేర్కొన్నారు.ఇతర వివరాలకై జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం, రూమ్ నెం 16, సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో సంప్రదించాలని తెలిపారు.

సోమప్ప జాతర ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-నేరేడుచర్ల

మండలంలోని సోమవారం గ్రామంలో నెలకొన్న శ్రీ బ్రమాలిక సోమప్ప సోమేశ్వర జాతర ఏర్పాట్లను ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి శుక్రవారం పరిశీలించారు.దివ్య క్షేత్రాన్ని సందర్శించి దర్శించుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ శనివారం మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా సోమప్ప క్షేత్రంలో ఏర్పాటు చేసిన పనులను పరిశీలించి ఆలయకమిటీతో తీసుకుంటున్న జాగ్రత్తలపై ఆరా తీశారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చూడాలని ఆలయ చైర్మెన్ రాచకొండ శ్రీనివాసరావుకు సూచించారు.మండల నాయకులు అందరూ కలిసి సోమప్ప ఉత్సవాలను సమన్వయంతో విజయవంతం చేయాలని కోరారు.దేవాలయాన్ని ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత తానే స్వయంగా అంచెలు అంచెలుగా అభివృద్ధి చేశానన్నారు.గుడిని, పరిసరాలను సుందరంగా ఆధ్యాత్మికంగా తీర్చిదిద్ది శ్రీ సోమప్ప దివ్య దర్శనాన్ని భక్తులకు సులువుతరం చేయడం వలన సోమప్ప దేవాలయానికి భక్తుల రాక పెరిగినదన్నారు.ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల పట్టణ అధక్షురాలు చల్లా శ్రీలతారెడ్డి మున్సిపల్ చైర్మెన్ చందమల్ల జయబాబు, జెడ్పీటీసీ రాపోలునర్సయ్య, ఎంపీపీ జ్యోతి, వైస్ఎంపీపీ తాళ్లూరి లక్ష్మి నారాయణ, మండల అధ్యక్షుడు సురేష్‌బాబు, సింగిల్ విండో చైర్మెన్లు అనంతు శ్రీనివాస్‌గౌడ్, శాఖమూరి శ్రీకాంత్, కల్లూరు సర్పంచ్ పల్లెపంగు. నాగరాజు, నందిపాటి నాగగురవయ్య పాల్గొన్నారు.

పాలు కల్తీ చేస్తే కఠినచర్యలు



నవతెలంగాణ-కోదాడరూరల్

పాలు కల్తీ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఆహార భద్రత తనిఖీ అధికారి కల్యాణ్‌చక్రవర్తి అన్నారు.శుక్రవారం జిల్లా పరిధిలోని పాల విక్రయకేంద్రాలను జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారులు పరిశీలించారు.కోదాడలోని పలు పాల కేంద్రాలలో పాలనమూనాలను సేకరించి పరీక్షల నిమిత్తం హైదరాబాదులోని ల్యాబ్‌కు పంపించారు. అనంతరం కల్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ పాలను కల్తీ చేసి అమ్మడం చట్ట విరుద్ధమన్నారు.పాలలో నురగ రావడానికి, కొవ్వు శాతం పెరగడానికి ఎవరైనా తప్పుడు పద్ధతులు పాటించకూడదన్నారు.స్వచ్ఛమైన సహజ సిద్ధమైన పాలను అమ్మాలన్నారు.సాధారణ తనిఖీల్లో భాగంగా కొన్ని డెయిరీలలో పాల నమూనాలు సేకరించినట్టు తెలిపారు.పాలు, పాల ఉత్పత్తులు ఎవరైనా కల్తీ చేసినట్లు తెలిస్తే సమాచారం అందించాలన్నారు.వీరి వెంట స్పెషల్ డ్రైవ్ ఫుడ్ సేఫ్టీ అధికారి స్వాతి, ఖాజా లతీఫ్ తదితరులు ఉన్నారు.

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు అవకాశం కల్పించండి

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లు మాత్రమే గ్రామాల్లో కనిపిస్తున్నాయే తప్ప కేసీఆర్ 9 ఏండ్లలో ఏ ఒక్క ఇండ్లు నిర్మించి ఇవ్వలేదని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేశ్‌రెడ్డి అన్నారు.హాత్ సే హాత్ పాదయాత్రలో భాగంగా శుక్రవారం ఆత్మకూరు ఎస్ మండలంలోని పాత సూర్యాపేట, శంకన్నగూడెం గ్రామాల్లో పర్యటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొంతింటి స్థలం ఉన్న పేదవారికి ఇండ్లు నిర్మించుకునేందుకు రూ.5 లక్షల సాయం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగా కల్లబొల్లి మాటలు చెప్పి ప్రజలను మభ్య పెట్టమని, ఇచ్చిన హామీలను అమలు చేసి చూపిస్తామన్నారు.నియోజకవర్గంలో 900 కిలోమీటర్లు పాదయాత్ర చేసి ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతామన్నారు.సూర్యాపేట జిల్లా కేంద్రంలోనూ ట్యాంక్‌బండ్, రోడ్ల నిర్మాణం ప్రతి పనిలో అడ్డగోలుగా అవినీతి జరుగుతుందని ఆరోపించారు.రాబోయే ఎన్నికల్లో పార్టీ తరఫున పోటీ చేస్తామని ఆశీర్వదించాలని కోరారు.బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణితో రైతులు ఇబ్బంది పడుతున్నారని, రైతులు తమ తాత, ముత్తాతల కాలం నుండి కబ్జాలో ఉన్నప్పటికీ ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఇతరుల పేరిట తమ భూములు రికార్డులలో ఎలా ఎక్కుతాయని ప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనే ధరణిని రద్దుచేసి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రాగానే వెంటనే ధరణిని రద్దు చేస్తామన్నారు. ఈ సందర్భంగా శంకన్నగూడెం సమీపంలో గీత కార్మికుల వేషధారణలో వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మండలఅధ్యక్షులు గోపాల్‌రెడ్డి,షఫీఉల్లా, గట్టు శ్రీనివాస్, స్వామినాయుడు,నామ ప్రవీణ్, సైదిరెడ్డి,పరుశరామ్,ధరావత్ వెంకన్న నాయక్ మల్లారెడ్డి,గుణగంటి మల్సూర్ అరవింద్‌రెడ్డి, లింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

నవతెలంగాణ- ఆత్మకూరుఎస్



మండలంలోని దాచారం గ్రామంలో స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు శంకర్ రావు మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్‌లో ఉన్నతస్థాయికి ఎదగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామ నర్సయ్య, వాణి, షర్మిల, ఉమామహేశ్వరి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

చరిత్ర కలిగిన ఏపూర్ మల్లికార్జున స్వామి దేవాలయం

- శివరాత్రి జాతరకు మల్లికార్జున స్వామి ఆలయం ముస్తాబు

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

వందేండ్ల కింద ఎల్లుట్ల వెంకన్న అమృత హస్తములచే ఆరాధించబడిన మల్లికార్జున స్వామి దేవాలయం. ఎంతో మంది భక్తులు ప్రతి ఆదివారం మల్లికార్జున స్వామిని దర్శించుకోవడానికి వస్తూ ఉంటారు.భక్తులు మొక్కిన మొక్కులను నెరవేర్చుకొని వాటిని చెల్లించడానికి ప్రతి ఆదివారం మల్లికార్జునస్వామిని దర్శించుకోవడానికి వస్తూ ఉంటారు.ఈ ఆలయం సూర్యాపేట జిల్లా ఆత్మకూర్ఎస్ మండలం ఏపూరు గ్రామంలో ఉంది.గుడికి ముందు తోరణంపై ఉన్న విగ్రహాలు ప్రజలను ఆకర్షిస్తున్నాయి. శ్రీశైలం వలె గుడిగోపురం, మల్ల మల్లికార్జున స్వామికి ఎదురుగా ఉన్న నంది వుంటుంది.

17నుంచి ఉత్సవాలు ప్రారంభం

17-2-2023 శుక్రవారం సాయంత్రం నుండి22వ తేదీ వరకు వివిధ కార్యక్రమాలు ఉంటాయన్నారు.

ముస్తాబైన మల్లికార్జున స్వామి ఆలయం

ప్రతి సంవత్సరం మహాశివరాత్రి అంగరంగ వైభవంగా జరుగుతుంది.వేలసంఖ్యలో భక్తులు హాజర వుతారు.భక్తులకు కావాల్సిన ఏర్పాట్లను చేస్తున్నామని ఆలయ పూజారి ఎల్లుట్ల శివశంకర్ తెలిపారు.

వికలాంగులకు 23 యూనిట్లు మంజూరు

నవతెలంగాణ -భువనగిరి రూరల్

యాదాద్రి భువనగిరి జిల్లాకు వికలాంగుల కోసం 17 మండలాలు వారి మున్సిపాలిటీలో గాను బ్యాంకుతో సంబంధం లేకుండా వందశాతం రాయితీతో 23 యూనిట్లు మంజూరైనట్లు యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా శిశు వికలాంగుల వృదుల శాఖ అధికారి కృష్ణవేణి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 23 యూనిట్ల తో పాటుగా 50,000 చొప్పున బ్యాంకు లింకుతో మూడు యూనిట్లు అనగా లక్ష రూపాయల యూనిట్‌కు 80,000 రాయితీ, రెండు లక్షల యూనిటీ 1,40,000 ల రాయితీ, మూడు లక్షల యూనిటీ 1,80,000 రాయితీ చొప్పున మొత్తం 26 యూనిట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. జిల్లాలోని 21 నుండి 55 ఏండ్ల వయస్సు కలిగిన వికలాంగులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, ఈ నెల 28 వరకు ఆన్‌లైన్ tsob-mms.cgg.gov.in వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

మైక్ సెట్ బహూకరణ్ణ

నవతెలంగాణ -భువనగిరిరూరల్

మండలంలోని చందుపట్ల జెడ్పీహెచ్ఎస్ 1997- 98 పదోతరగతి బ్యాచ్ చందుపట్ల, బండ సోమవారం, వీరవల్లి ,గౌస్ నగర్, రామచంద్రపురం, పెంచికల్‌పహాడ్, చీమల కొండూరు, గ్రామాలకు చెందిన పూర్వ విద్యార్థులు శుక్రవారం పాఠశాలకు మైక్‌సెట్‌ను బహూకరించారు. అనారోగ్యంతో భాదపడుతున్న చందుపట్ల బాల్యమిత్రుడు రాళ్ల బండి నరేష్ కు రూ.33వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిన్నం పాండు, ఎంపీటీసీ బొక్క కొండల్ రెడ్డి, ఎస్ఎంసి చైర్మన్ కందుకూరి భాస్కర్, ప్రధానోపాధ్యాయులు భాస్కర్, అధ్యాపక బృందం, పూర్వ విద్యార్థులు చిన్నంబాలేశ్వర్ మాటూరి ఎల్లేశం ,సుబ్బురు జహంగీర్, రాళ్ల బండి నరేష్, భూష బోయిన నరసింహ, మందడి నిర్మల, మహిపాల్ రెడ్డి, దండంపల్లి గౌరారెడ్డి పాల్గొన్నారు.

జిల్లాలో శుక్రవారం సభలతో సత్ఫలితాలు

- కలెక్టర్ పమేలా సత్పతి



నవతెలంగాణ -ఆలేరురూరల్

జిల్లాలో అంగన్‌వాడీకేంద్రాల్లో శుక్రవారం సభలు తల్లులు, గర్భిణుల ఆరోగ్య సంరక్షణ కోసమే నిర్వహించబడుతున్నాయని, వాటివల్ల సత్ఫలితాలు వస్తున్నాయని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.శుక్రవారం ఆలేరు మండలం కొలనుపాక గ్రామం రైతువేదికలో జరిగిన శుక్రవారం సభ కార్యక్రమంలో కలెక్టర్ ఐదుగురు మహిళలకు శ్రీమంతం, ఒక చిన్నారికి అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాను కూడా ఒక తల్లినేనని, కలెక్టర్ గా కాకుండా తల్లిగా చెబుతున్నానని అంటూ తల్లులు, గర్భిణులు కరెక్ట్ టైంలో తినాలని, ఎక్కువగా పప్పు, ఆకుకూరలు, పండ్లు వంటి పోషకాహారం తీసుకోవాలని సూచించారు. మంచి ఆరోగ్యకర అలవాట్లు ఉంటే పిల్లలు కూడా మంచి అలవాట్లు నేర్చుకుంటారని, శుక్రవారం సభ ముఖ్యంగా తల్లులు, గర్భిణుల కోసమే నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి కృష్ణవేణి, తాసిల్దార్ రామకృష్ణ, మండల అభివృద్ధి అధికారి జ్ఞాన ప్రకాష్,శ మెడికల్ ఆఫీసర్ నవీన్ కుమాం పాల్గొన్నారు.

పర్యావరణానికి చెట్లకు హాని కలిగిస్తే తగిన చర్యలు తీసుకుంటాం : కలెక్టర్

భువనగిరిరూరల్ : పర్యావరణానికి, చెట్లకు హాని కలిగించే విధంగా ప్రవర్తిస్తే తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పమేలా సత్పతి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పర్యావరణానికి హాని కలిగించే విధంగా రోడ్ల వెంబడి , కమ్యూనిటీ స్థలాలలో , చెత్త వేసి నిప్పు పెట్టవద్దని, హరితహారం కార్యక్రమంలో నాటిన మొక్కలకు ఎలాంటి హాని కలిగించవద్దని, రైతులు తమ పంట పొలాలలో నిప్పు పెట్టి పర్యావరణానికి హాని కలిగించే విధంగా చేయవద్దని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. చెట్లకు హాని కలిగించే విధంగా ఎవరైనా ప్రవర్తిస్తే పంచాయతీరాజ్ యాక్ట్ ప్రకారం చర్యలు, భారీ జరిమానాలు విధించడం జరుగుతుందని తెలిపారు.పర్యావరణానికి హాని కలిగించే విధంగా ఎవరైనా ప్రవర్తిస్తే జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన 08685293312 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయాలని కోరారు.

సీపీఐ(ఎం)కు అండగా నిలబడండి

- జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరు మల్లేశం

నవతెలంగాణ- ఆత్మకూర్ఎం

ప్రజా సమస్యలపై నిరంతరం ఉద్యమాలు చేసే పేదల పార్టీ సీపీఐ(ఎం)కు విరాళాలు ఇచ్చి ప్రజలు అండగా నిలవాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరు మల్లేశం కోరారు. రానున్నన రోజుల్లో ప్రజా సమస్యలపై ఉద్యమాలు నిర్వహించేందుకు ఆ పార్టీ ప్రజా ఉద్యమ నిధి కోసం శుక్రవారం మండలంలోని తిమ్మాపురం గ్రామంలో ఇంటింటికి నిధిని సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో సీపీఐ(ఎం) అనేక ప్రజా ఉద్యమాలను నిర్వహిస్తుందన్నారు. జిల్లా ఏర్పడిన ఏడేళ్ల కాలంలో సామాగ్రాభివృద్ధి కోసం త్రాగు,సాగు నీరు సాధన కోసం,మూసి ప్రక్షాళన, భూ నిర్వాసితుల సమస్యలపై ఉద్యమాలు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీమండల కార్యదర్శి వేముల బిక్షం,మండల నాయకులు నోముల నర్సిరెడ్డి, బాషబోయిన బుగ్గయ్య,తుమ్మల సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఆలేరురూరల్

ఇంటింటికి సీపీఐ(ఎం)

ఆలేరురూరల్ : మండలంలోని శర్బనాపురం



ఆత్మకూర్ఎం

గ్రామంలో శుక్రవారం ఇంటింటికి సీపీఐ(ఎం) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు మాటూరి బాలరాజు , మండల కార్యదర్శి ధూపటి వెంకటేష్ ,టౌన్ అధ్యక్షులు ఎంఏ ఇక్బాల్ ,మండల కార్యవర్గ సభ్యులు సుధాగాని సత్య రాజయ్య, మాజీ కార్యదర్శి కారే రాజు, సుధగారి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్ ఫాం సాగును ప్రోత్సహించడానికి బడ్జెట్లో రూ. వెయ్యి కోట్లు

- వంటనూనెల కొరతను అధిగమించేందుకు ఆయిల్ ఫాం సాగు
- తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్



నవతెలంగాణ-మోత్కూరు

రాష్ట్రంలో ఆయిల్ ఫాం సాగును ప్రోత్సహించడానికి సీఎం కేసీఆర్ బడ్జెట్ రూ. వెయ్యి కోట్ల నిధులు కేటాయించారని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ కుమార్ అన్నారు. మోత్కూరు మండలం పాలడుగులో ఆయిల్ ఫెడ్ ఆధ్వర్యంలో పెంచుతున్న ఆయిల్ ఫాం మొక్కల నర్సరీలో సీఎం కేసీఆర్ జన్మదినోత్సవం సందర్భంగా శుక్రవారం రైతులకు మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగినసభలో ఆయన మాట్లాడుతూ దేశంలో వంట నూనెల కొరత ఉందని, దానిని అధిగమించడానికి ఆయిల్ ఫాం సాగే ప్రత్యామ్నాయమని గుర్తించిన సీఎం కేసీఆర్ రాష్ట్రంలో ఆయిల్ ఫాం సాగుపై ప్రత్యేక దృష్టి సారించి సాగు పెంచేందుకు రైతులను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. ఆయిల్ ఫాం సాగులో ఎదురయ్యే ఇబ్బందులను అధిగమిస్తే 30 ఏళ్ల పాటు రైతులు అధిక ఆదాయాన్ని పొందవచ్చన్నారు. ప్రపంచంలో ఇండోనేషియా, మలేషియా ఆయిల్ ఫాం ఉత్పత్తిలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో ఉన్నాయని, బయటి దేశాల నుంచి వంట నూనెలను ఎక్కువగా దిగుమతి చేసుకోవాల్సి వస్తుందని, ఆ పరిస్థితిని అధిగమించేందుకు రాష్ట్రంలోనే 20 లక్షల ఎకరాల్లో ఆయిల్ ఫాం సాగు చేయాలన్న దృఢ సంకల్పంతో సీఎం కేసీఆర్ ఉన్నారని తెలిపారు. నియోజకవర్గంలోనే ఆయిల్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు సీఎం కేసీఆర్ మాట్లాడి భూమి ఇప్పించేందుకు కృషి చేస్తానని ప్రకటించారు. రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మెన్ కంచర్ల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ పాలడుగు నర్సరీలో ఆయిల్ ఫెడ్ ద్వారా 60 ఎకరాల్లో 3 లక్షల ఆయిల్ ఫాం మొక్కలను పెంచుతున్నామని తెలిపారు. ఆయిల్ ఫాం సాగును ప్రోత్సహించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం రైతులకు పెట్టుబడి భారం పడకుండా రైతు మొక్కకు రూ.20 చెల్లిస్తే ప్రభుత్వం ఆయిల్ ఫెడ్ సంస్థకు రూ.193 చెల్లిస్తుందన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం లక్షా 20 వేల ఎకరాల్లో ఆయిల్ ఫాం సాగయ్యిందని, 20 లక్షల ఎకరాలకు పెంచాలన్న లక్ష్యంతో ప్రభుత్వం, ఆయిల్ ఫెడ్ కృషి చేస్తుందన్నారు. అనంతరం సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే కిశోర్ కుమార్ కేక్ కట్ చేశారు. ఆయిల్ ఫెడ్ చైర్మన్ రామకృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో జెడ్పీ చైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, ఆయిల్ ఫెడ్ ఎండీ సురేందర్ రెడ్డి, ఉద్యానవన, హార్టీకల్చర్ జిల్లా అధికారి అన్నపూర్ణ, మార్కెట్‌చైర్మెన్ కొణతం యాకూబ్ రెడ్డి, ఎంపీపీలు రచ్చ కల్పనలక్ష్మీ నర్సింహారెడ్డి, దర్శనాల అంజయ్య, జడ్పీటీసీలు గోరుపల్లి శారదసంతోష్ రెడ్డి, శ్రీరాముల జ్యోతి, మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి, మదర్ డెయిరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీ నర్సింహారెడ్డి, సింగిల్ విండో చైర్మెన్లు కంచర్ల అశోక్ రెడ్డి, పొన్నాల వెంకటేశ్వర్లు, రైతుబంధు సమితి మండల అధ్యక్షులు కొండా సోంమల్లు, తీపిరెడ్డి మేఘారెడ్డి, జిల్లా సభ్యులు మంచె పద్మ, కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్, సర్పంచులు మరిపెల్లి యాదయ్య, ఎలుగు శోభసోమయ్య, ఎంపీటీసీ ఆకవరం లక్ష్మణాచారి,కోఆప్షన్ మెంబర్ సాజిద్ పాషా, తహసీల్దార్ షేక్ అహ్మద్, ఎంపీడీవో పోరెడ్డి మనోహర్ రెడ్డి, ఏడీఏవెంకటేశ్వర్ రావు, ఏవో స్వప్న తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

- మాజీ ఎమ్మెల్యే వేముల ఆధ్వర్యంలో హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ- రామన్నపేట

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను శుక్రవారం మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆధ్వర్యంలో అట్టహాసంగా నిర్వహించారు. పట్టణంలోని హనుమాన్ ఆలయంలో పార్టీ సీనియర్ నాయకులు కంచర్ల కృష్ణారెడ్డి, బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్‌పూజర్ల శంబయ్య, స్థానిక సర్పంచ్ గోదాసు శిరీష పృథ్వీరాజ్ లతో వేముల వీరేశం కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి, భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సుభాష్ సెంటర్ లో బాణాసంచా కాల్చి, కేక్ కట్ చేసి అభిమానులకు తినిపించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోదాసు శిరీష పృథ్వీరాజ్, కొత్తగూడెం సర్పంచ్ చిల్లర కైలాసం, ఎంపీటీసీలు



రామన్నపేట



భువనగిరిరూరల్



ఆలేరుటౌన్



ఆలేరురూరల్

ఎండి రెహాన్, మాదురి జ్యోతి రామచంద్రరావు, నాయకులు బత్తుల కృష్ణ గౌడ్, జెల్లా వెంకటేష్, కునూరు కృష్ణగౌడ్, వనం విఠల్, ఎండి అక్రమ్, కోట సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని సుభాష్ సెంటర్ లో బిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మందడి ఉదయ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పోచబోయిన మల్లేశం, ఎంపీపీ కన్నబోయిన జ్యోతి, పిఎసిఎస్ చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ కంభంపాటి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు పోతరాజు సాయికుమార్, తదితరులు ఉన్నారు.

భువనగిరి రూరల్ : మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినము సందర్భంగా ఐకాస సభ్యులు, ఏపీఓలు, ఇసిలు, జెఈ లు, సాంకేతిక సహాయకులు, కంప్యూటర్ ఆపరేటర్లు, ప్లాంటేషన్ మేనేజర్ లు భువనగిరి మండలంలోని గౌస్ నగర్ గ్రామంలో మొక్కలు నాటారు. హరితహారం లో కార్యక్రమంలో మొక్కలను రక్షిస్తున్నటువంటి వన సేవకులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మెన్ సంపత్ కుమార్,ఎంపీడీవో నరేందర్ రెడ్డి, హెచ్ ఆర్ మేనేజర్ ఎ నారాయణ, శ్రీలక్ష్మి, బాలస్వామి, కర్ణాకర్ , రమేష్, నాగరాజు, కృష్ణ, వెంకటేష్, కరుణ, రమ , ఏపీవోలు ఇంజనీరింగ్ కన్సల్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్లు , కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

ఆత్మకూర్ ఎం : సీఎం కేసీఆర్ జన్మదిన సందర్భంగా మండల కేంద్రంలోని మండల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆ మండల పార్టీ అధ్యక్షులు బిసు చందర్ గౌడ్ కేకును కట్ చేసి సీట్లుపంపిణీ చేసి, బాణాసంచా కాల్చారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నీ రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ యాస కవిత గ్రంథాలయ సంస్థ జిల్లా డైరెక్టర్ మేడి రామనర్సయ్య రైతు సమన్వయ సమితి జిల్లా డైరెక్టర్ బిసు ధనలక్ష్మి రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ యాస ఇంద్రారెడ్డి మోత్కూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గడ్డం దశరథ గౌడ్ పార్టీ విభాగం మహిళా మండల అధ్యక్షురాలు సోలిపురం అరుణ తదితరులు పాల్గొన్నారు.

ఆలేరు టౌన్ : రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో శుక్రవారం బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా చైర్మెన్ వస్పరి శంకరయ్య హాజరై కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. అనంతరం ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు, వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ , మొరిగాడి వెంకటేష్ , ఆడేపు బాలస్వామి, చింతకింది మురళి, ,దాసి సంతోష్, డాక్టర్ మురళి ,బేతి రాములు, రాయపురం నరసింహులు,పత్తి వెంకటేష్, కుండే సంపత్ ,పాసికంటి శ్రీనివాస్, పూల శ్రావణ్, సీసా మహేశ్వరి, కందుల అనసూయ అరుణ, షాబుద్దీన్, బాలరాజుపాల్గొన్నారు.

ఆలేరురూరల్ : ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో బి ఆర్ ఎస్ విద్యార్థి విభాగం మండల అధ్యక్షుడు మామిడాల భానుచందర్ ఆధ్వర్యంలో కెసిఆర్ కాలనీలో కెసిఆర్ జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీప్రసాద్ రెడ్డి,, గ్రామ శాఖ అధ్యక్షుడు జంగస్వామి, మాజీ ఎంపీటీసీ మామిడాల అంజయ్య ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ మామిడాల నర్సింలు, మాజీ సర్పంచ్ చీర బోయిన మల్లేష్, వార్డు సభ్యులు జంగా పరశురాం, సీనియర్ నాయకులు భాసెట్టి రాజు, భైరి కాలేంధర్ ,మల్లేష్ గౌడ్ ,ఎర్ర యాదగిరి ,చాడ నాగరాజు .. శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో శుక్రవారం మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు సీఎం కేసీఆర్ 70వ జన్మదిన వేడుకలను బాణసంచా కాల్చి, కేక్ కట్‌చేసి ఘనంగా నిర్వహించారు. స్వీట్లు పంపిణీచేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్‌రెడ్డి మాట్లాడారు. ప్రతిక్షణం ప్రజల గురించి పరితపించే ప్రజాభిమాని కేసీఆర్ అన్నారు. అలుపెరగని పోరాటయోధుడు అని



చౌటుప్పల్

పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, టీఆర్ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, కౌన్సిలర్లు బండమీది మల్లేశం, ఎమ్‌డి.బాబాషరీఫ్, కోరగోని లింగస్వామి, ఆలె నాగరాజు, నాయకులు ఢిల్లీ మాధవరెడ్డి, బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, చింతల వెంకట్‌రెడ్డి, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, తొర్పునూరి మల్లేశ్‌గౌడ్, వీరమల్ల వెంకటేశ్‌గౌడ్, సుర్వి మల్లేశ్‌గౌడ్, గుండెబోయిన వెంకటేశం, బొడిగె బాలకృష్ణ, ఉడుగు రమేశ్, పోలోజు శ్రీనివాస్‌చారి, కానుగుల వెంకటయ్య, పస్తం గంగరాములు, ఎమ్‌డి.ఖలీల్, గోశిక రవి పాల్గొన్నారు.

వెంకటయ్యకు ఆర్థికసాయం

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని తంగడపల్లి గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికుడు నక్కలగోని వెంకటయ్య ఇటీవల తాటిచెట్టుపై నుండి పడి గాయపడగా వైద్య ఖర్చుల నిమిత్తం కల్లు, గీత కార్పొరేషన్ ద్వారా మంజూరైన రూ.15వేల చెక్కును శుక్రవారం బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి యాదయ్య వెంకటయ్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మికసంఘం జిల్లా అధ్యక్షులు రాగీరు కృష్ణయ్య, ఉపాధ్యక్షులు బత్తుల లక్ష్మయ్య, మండల అధ్యక్షులు మారగోని అశోక్‌గౌడ్, మండలకార్యదర్శి అంతటి అశోక్‌గౌడ్, మల్లగోని లక్ష్మయ్య, ఎడ్ల నర్సింహా, అంతటి చంద్రయ్య చీకూరి ఈదయ్య, బడేటి సత్యనారాయణ పాల్గొన్నారు.





రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మహిళల కుటుంబాలకు ఆర్థిక సహాయం

నవతెలంగాణ- చౌటుప్పల్ రూరల్

దండు మల్కాపురం గ్రీన్ ఇండస్ట్రియల్ పార్కులో రోడ్డు ప్రమాదంలో మరణించిన కుటుంబాలకు రాజకీయ నేతలు ఆర్థిక సహాయం అందజేశారు. దేవలమ్మ నాగారం గ్రామంలో బాధిత కుటుంబాలను పరామర్శించారు. మునుగోడు మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మృతి చెందిన వారి కుటుంబానికి రూ.2 లక్షలు, క్షతగాత్రులకు రూ 50 వేలు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి మృతి చెందిన వారి కుటుంబానికి రూ. లక్ష, క్షతగాత్రుల కుటుంబాలకు రూ.50 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మృతి చెందిన కుటుంబాలను జిల్లా మంత్రి పరమర్శించకపోవడం శోచనీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మృతి చెందిన కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ జడ్పిటిసి చిలుకూరు ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి, ఆ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చెక్ డ్యాం, నీటి కుంటల పరిశీలన

నవతెలంగాణ- వలిగొండరూరల్

మండల పరిధిలోని పులిగిల్ల,సుంకిశాల,కంచనపల్లి గ్రామలలో శుక్రవారం వాటర్ షేడ్ కు సంబంధించిన పనులను కేంద్రం బృందం పరిశీలించింది. జాతీయ జల అవార్డు ప్రకటించడానికి చూడాల్సిన చెక్ డ్యాం, నీటి కుంటలు, ఆవెన్యూ ప్లాంటేషన్, బోర్ వెల్ రీఛార్జ్, పల్లె ప్రకృతి వనాలను పరిశీలించినట్టు తెలిపారు. చూసిన అన్ని పనులు కూడా చాలా ఉపయోగ కరంగా ఉన్నాయని, వచ్చిన బృందం సభ్యులు తెలిపారు. పరిశీలించిన వారిలో బృందం సభ్యులు పి. యాదయ్య సైంటిస్ట్ జలశక్తి అభియాన్, జీ.అనంత సాయి, అడిషనల్ డైరెక్టర్, వాటర్ కమిషన్, డిఆర్డిఓ నాగిరెడ్డి, ఏపిడి శ్యామల మేడం, ఎంపీడీవో, సర్పంచ్, ఎంపిటిసి, ప్రాజెక్ట్ ఆఫీసర్ ఇనాయత్ అలీ, ఎపిఓ, ఈసి, టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ సెక్రెటరీలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

యూనిటీ ఫార్మసీ కళాశాలలో జాతీయ సదస్సు



నవతెలంగాణ -భువనగిరి రూరల్

మండలంలోని రాయగిరి గ్రామంలో గల యూనిటీ ఫార్మసీ కళాశాలలో జాతీయ సదస్సు అసోసియేషన్ ఆఫ్ ఫార్మా స్యూటీ కల్ టీచర్స్ ఆఫ్ ఇండియా, యూనిటీ కళాశాల సంయుక్తంగా జాతీయ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సెంట్రల్ కమిటీ మెంబర్ డాక్టర్ వీరారెడ్డి ప్రభాకర్ రెడ్డి ,ఏపీటీఐ తెలంగాణ ప్రెసిడెంట్ డాక్టర్ చిన్నాల కృష్ణమోహన్, క్లినిక్స్ ఫౌండర్ సతీష్ కుమార్ అతిథితులుగా హాజరై, మాట్లాడారు. ఈ సదస్సులో కళాశాల చైర్మెన్ ప్రభాకర్ రెడ్డి, డైరెక్టర్ గోవర్ధన్ రెడ్డి , కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అంపటి శ్రీనివాస్ , ఇస్మాయిల్, రాజీవ్, పృథ్వి, నాగరాజు, అమర్నాథ్, మహేష్, సలేహ , ప్రియాంక, నందిన అనిత, భాను సుధా, పావని, మౌనిక, భానుప్రియ ఏవో పి సునీత రవీందర్ ఎగ్జామ్ బ్రాంచ్ కృష్ణ ఆర్ కృష్ణ బాలకృష్ణ ,వివిధ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.



అగరు ఒత్తుల తయారీ కేంద్రం పరిశీలన

నవతెలంగాణ -ఆలేరుటౌన్

మండల కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో వాగ్మీ గ్రూప్ ద్వారా ఆర్పీలచే తయారు చేస్తున్న అగరు ఒత్తులు, దూది వత్తుల తయారీ కేంద్రాన్ని శుక్రవారం కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తయారీలో నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. ఉత్పత్తుల కోసం కృషి చేస్తున్న మహిళలను కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రామకృష్ణ ఆర్పీలు, సిబ్బంది పాల్గొన్నారు.

మొక్కలను సంరక్షించడంలో ప్రజలు భాగస్వాములు కావాలి

నవ తెలంగాణ- ఆలేరు టౌన్

పర్యావరణ పరిరక్షణ కోసం పట్టణంలో పెంచుతున్న మొక్కలను సంరక్షించడంలో పట్టణ ప్రజలు భాగస్వాములు కావాలని పురపాలక సంఘం చైర్మెన్ వస్పరి శంకరయ్య అన్నారు. పురపాలక సంఘంలో శుక్రవారం బాలుర బాలికల హై స్కూల్ లోని హరితహారం చెట్లకు ట్యాంకర్ ద్వారా నీళ్లు తెప్పించి పట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణమంతా పచ్చదనంతో ఉండేందుకు కృషి చేయాలని ,ప్రతి ఒక్కరూ మొక్కలను నాటాలని సూచించారు. మొక్కలు పెద్దయ్యే వరకు పరిరక్షించాల న్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దాసి సంతోష్ ,పట్టణ ప్రధాన కార్యదర్శి పత్తి వెంకటేష్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

మోత్కూరు మార్కెట్ చైర్మెన్ పదవీకాలం పొడిగింపు

- మరో 6 నెలలు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ

నవతెలంగాణ-మోత్కూరు

మోత్కూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ కొణతం యాకూబ్ రెడ్డి పదవీకాలాన్ని రాష్ట్ర ప్రభుత్వం మరో ఆరు నెలలు పొడిగించింది. ఇదివరకే పొడిగించిన 6 నెలల పదవీకాలం ఈనెల 15తో ముగియడంతో ప్రభుత్వం రెండోసారి మరో 6 నెలలు పొడిగిస్తూ నిర్ణయం తీసుకోవడంతో రాష్ట్ర వ్యవసాయ, కార్పొరేషన్, మార్కెటింగ్ శాఖ (ఏపీసీ) సెక్రటరీ ఎం.రఘునందనావు ఈనెల 16న (జీవో ఆర్టీ నెం.81) ఉత్తర్వులు జారీ చేశారు. 2021 ఆగస్టు 16న మోత్కూరు మార్కెట్ కమిటీని నియమించగా 2022 ఆగస్టు 15తో పాలకవర్గం ఏడాది పదవీకాలం ముగిసింది. దీంతో మరో ఆరు నెలలు పొడిగిస్తూ అవకాశం కల్పించడంతో ఈనెల 15తో పొడిగించిన పదవీకాలం ముగియగా ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ కృషితో రెండోసారి మరో ఆరు నెలలు పదవీకాలాన్ని పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో మార్కెట్ చైర్మెన్ (ఓసీ జనరల్ రిజర్వ్) కొణతం యాకూబ్ రెడ్డి, వైస్ చైర్మెన్ మూగల శ్రీనివాస్, డైరెక్టర్లు పబ్బు జయమ్మ, కంచర్ల చలపతిరెడ్డి, వంగరి మల్లయ్య, గడ్డం దశరథ, కొంగరి మల్లయ్య, సోలిపురం లక్ష్మారెడ్డి, వ్యాపారుల నుంచి సోమనర్సయ్య, సోమ వెంకటేశ్వర్లు కొనసాగనున్నారు. తమ పదవీకాలం పొడిగించేందుకు కృషి చేసిన తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ కు మార్కెట్ చైర్మెన్ యాకూబ్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. రైతుల సంక్షేమం, ఆర్థికాభివృద్ధే టీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని, నిరంతరం రైతుల వెంటే ఉండి పని చేస్తామన్నారు.



రామన్నపేట బస్టాండ్‌ను సుందరంగా తీర్చిదిద్దుతాం

- మురుగు నీరు బస్టాండులోకి వదిలే వారికి నోటీసులు ఇస్తాం
- నల్లగొండ ఆర్టీసీ ఆర్ఎం శివశంకర్

నవతెలంగాణ -రామన్నపేట

రామన్నపేట బస్టాండ్‌లో సౌకర్యాలను మెరుగుపరిచి, సుందరంగా తీర్చిదిద్దుతామని నలగొండ ఆర్టీసీ ఆర్ఎం శివశంకర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌ను ఆయన సందర్శించి, అపరిశుభ్రంగా ఉన్న ఆవరణను, పెచ్చులు ఊడుతున్న బస్టాండ్ భవనాన్ని క్షుణంగా పరిశీలించారు. బస్టాండ్ ఆవరణలోకి మురుగు నీరు వదులుతున్న టీ స్టాల్ వారిని పిలిచి నీరు రాకుండా చూడాలని ఇందులోకి వదిలితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బస్టాండ్ ఆవరణలోకి మురుగు నీరు వదిలే వారికి, చెత్తాచెదారం వేసే వారి అందరికీ నోటీసులు ఇస్తామని తెలిపారు. బస్టాండ్ భవనం పెచ్చులుడుతూ ఉందని, అవసరమైన చోట మరమ్మతులు ప్రారంభమయ్యాయని తెలిపారు. పైకప్పు పై రైలింగ్ నిర్మాణం పూర్తయిందని అని తెలిపారు. కొన్నిచోట్ల భవనం పైకప్పు పూర్తిగా దెబ్బతిందని, అక్కడ నూతనంగా స్లాబ్ పోస్తామని, బస్టాండ్ ఆవరణలో సగం వరకు మాత్రమే సీసీ ఉందని, మిగతా భాగం కూడా సీసీ వేయడానికి ఎస్టిమేట్ తయారు చేస్తామనితెలిపారు. రామన్నపేట బస్టాండు మంచి కమర్షియల్ పాయింట్ లో ఉందని దీనిని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. బస్టాండ్ ఆవరణలో సైకిల్ స్టాండ్ ఏర్పాటు చేయడానికి త్వరలో టెండర్లు పిలుస్తామని తెలిపారు. ఆయన వెంట ఆర్టీసీ డిఇ సత్యనారాయణ రావు, ఏఈ కిరణ్, సిబ్బంది తదితరులు ఉన్నారు.





వేడుకలా కబడ్డీపోటీలు

నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని చింతపల్లి గ్రామంలో తెలంగాణ తొలి దళితకవి శివభక్తుడు దున్న ఇద్దాదాసు జయంతి ఆరాధానోత్సవాలలో భాగంగా నిర్వహిస్తున్న జాతీయస్థాయి మహిళల కబడ్డీ పోటీలు లీగ్‌కమ్ నాకౌట్ పద్ధతిలో ఫ్లడ్ లైట్ల వెలుతురులో రెండు మ్యాట్ల పై జరుగుతున్నాయి.పోటీలు న్యూకిడ్స్‌ఉన్నత పాఠశాల అబ్బాస్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మెన్ ఎస్‌కె.అబ్బాస్ సౌజన్యంతో జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కర్తయ్య గౌరవ అధ్యక్షులు గార్లపాటి శేఖర్ సహకారంతో వేడుకలా ఘనంగా జరుగుతున్నాయి.ఈ పోటీల్లో 18 రాష్ట్రాల జట్లు పాల్గొనగా క్వార్టర్ ఫైనల్‌మ్యాచ్‌లు జరిగాయి.క్రీడాకారులు గెలుపే లక్ష్యంగా క్రీడాస్ఫూర్తిని ప్రదర్శిసున్నారు.శుక్రవారం పోటీలు ఉత్కంఠభరితంగా జరుగుతున్నాయి.పోటీలను తిలకించుటకు రాష్ట్ర,జిల్లా పలు ప్రాంతాల నుంచి సీనియర్ జాతీయ అంతర్జాతీయ క్రీడాకారులు రావడం విశేషం.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుంకిరెడ్డి ప్రభావతి సంజీవరెడ్డి,ఎంపీటీసీ జ్యోతికృష్ణ, ఉపసర్పంచ్ భారతి కొండలు, సీనియర్ క్రీదాకారులు పల్లెబోయిన సత్యానారాయణ పాల్గొన్నారు.

'గాంధీజీ'లో స్వపరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-నాంపల్లి

మండలకేంద్రంలోని గాంధీజీ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులచే స్వపరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. నేడు సమాజంలో జరుగుతున్న పరిణామాలను, సంఘటనలను విద్యార్థులు కళ్లకు కట్టినట్లుగా చూపించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధికారులుగా, ప్రజాప్రతినిధులుగా వారి బాధ్యతలను అద్వితీయంగా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి, తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి అంబేద్కర్ సెంటర్, అంగడి బజార్లలో ధర్నా కార్యక్రమాలు, మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని, బస్ డిపోను ఏర్పాటు చేయాలని, డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలంటూ నిరుద్యోగులు చేస్తున్న ఆందోళనలు, పంటలకు గిట్టుబాటు ధర



కల్పించాలని రైతుల రాస్తారోకో, పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేయాలంటూ ముఖ్యమంత్రి, మంత్రులను మరియు అధికారుల ఘోరవ్ లకు సంబంధించిన విద్యార్థులు చేసిన ప్రదర్శన దృశ్యాలు, ముఖ్య మంత్రి, మంత్రులు, అధికారులను ఆందోళనకారుల నుండి రక్షించడానికి పోలీసుల లాఠీ ఛార్జ్ చేసిన దృశ్యాలు, ముఖ్యమంత్రితో ప్రెస్ మీట్ పెట్టడం కండ్లకు కట్టినట్లుగా ప్రదర్శించి చూపర్లను ఆకట్టుకున్నారు.ఈ దృశ్యాలను చూసిన ప్రజలు పాఠశాల యాజమాన్యంతో పాటు గా ప్రదర్శించిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రిగా జి. కార్తీక్, విద్యా శాఖ మంత్రిగా ఎస్.కె. తస్లీమ్, కలెక్టర్ గా శివాని, ఎస్పీగా ఎస్. రాజ్ కుమార్, ఐ.జి.గా బి తరుణ్, డిఈఓ గా ఎం. జస్వంత్, డిప్యూటీ ఇ.ఓ.గా ఆర్.మానస, ఎంఈఓగా జి.రాహుల్‌రెడ్డి, ఎంపీడీఓగా ఎన్.మణికంఠ, కరస్పాండెంట్‌గా బి.స్పందన, ప్రిన్సిపాల్‌గా జి.అజయ్ లు పాల్గొన్నారు. అనంతరం పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో స్వపరిపాలనలో పాల్గొన్న విద్యార్థులంతా మాట్లాడుతూ తమ అనుభవాలను, భవిష్యత్తు లక్ష్యాలను వివరించారు. తదుపరి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల చైర్మెన్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు, డైరెక్టర్ కర్నాటి నాగరాజు, ఉపసర్పంచ్ షేక్ అశ్రాబి చాంద్ పాషా, ప్రిన్సిపాల్ బందనాధం సురేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి

నవతెలంగాణ-పెద్దఅడిశర్లపల్లి

మండంలలోని గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు తన వంతు కృషి ఛేస్తానని జెడ్పీటీసీ శోభారాణి అన్నారు.శుక్రవారం మండలంలోని వద్దిపట్ల, పడమటితండా గ్రామపంచాయతీలలో ఈజీఎస్ నిధుల కింద మంజూరైన రూ.20 లక్షల విలువైన సీ.సీరోడ్ల నిర్మాణపనులకు ఆమె శంకుస్థాపన చేసి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు వీరబోయిన యల్లయ్యయాదవ్, ఎంపీటీసీలు ఎ.వెంకటేశ్వర్‌రెడ్డి,ఆర్.మంగ్తీసీతారాంనాయక్, వై.మధు సూదన్‌రెడ్డి,సర్పంచులు పీ.ధనలక్ష్మి ఆంజనేయులు,ఆర్.ప్రేమలత జబ్బార్‌నాయక్, బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బోడియనాయక్, సీనియర్ నాయకులు ధర్మారెడ్డి, వెంకట్రావు, రామయ్య, వినోద్, హనుమంతు, రమేష్, శ్రీరామ్‌నాయక్, శివ, పాండు ,యోగేందర్, గిరి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సారథి ముఖ్యమంత్రి కేసీఆర్ భారతదేశానికి ప్రధానమంత్రి కావాలని ఎంపీపీ గూడెపు శ్రీనివాసు, కోదాడ మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీషలక్ష్మీనారాయణ కోరారు.శుక్రవారం సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా మండలంలోని బూరుగడ్డ గ్రామంలో గల అతిపురాతన కాలం నాటి శ్రీ కాలమలీకంద శ్రీ ఆది వారహ లక్ష్మీనరసింహా, శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మద్దిరాల : మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో రైతుబంధు సమితి జిల్లాఅధ్యక్షుడు ఎస్ఏ రజాక్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కన్న సురాంభవీరన్న,జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ దుగ్యాల రవీందర్‌రావు, వైస్‌ఎంపీపీ శ్రీరామ్‌రెడ్డి, ఆకుల ఉప్పలయ్య వడ్డాణ మధుసూదన్ ఎంపిటిసి శిరంసెట్టి వెంకన్న, సర్పంచులు దామెర్ల వెంకన్న, వెలుగు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

మోతె : మండలకేంద్రంలోని బీఆర్ఎస్ కార్యా లయంలో ఆ పార్టీ మండలకమిటీ సీఎం కేసీఆర్ 69వ జయంతి నిర్వహించారు.కేక్ కట్ చేసి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శీలం సైదులు,ఉపాధ్యక్షులు కారింగుల శ్రీనివాస్‌గౌడ్,బానోత్ దేవ్లా, సర్వారం సింగిల్‌విండో వైస్‌చైర్మెన్ పనస మల్సూర్ గౌడ్, సర్పంచులు వాసంశెట్టి రమేష్, గుం డాల గంగయ్య,శ్యాములేటి కోటేశ్, మండల యూత్ అధ్యక్షులు ఎస్‌కె.జానిపాషా, మాజీ సర్పంచులు ఇండ్ల వెంకటేశ్వర్లు,నూకల శ్రీనివాస్‌రెడ్డి, పగడాల వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.



తిరుమలగిరిలో...

చివ్వెంల: మండలంలోని గ్రామ గ్రామాన స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.దురాజ్ పల్లి లోని ఆలేటి ఆటం వరల్డ్ (అనాథాశ్రమంలో) కేక్ కట్ చేసి అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వై.వీ,పెన్‌పహాడ్ ఎంపీపీ నెమ్మాది భిక్షం, చివ్వెంల వైస్‌ఎంపీపీ జీవన్‌రెడ్డి,బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గుర్రం సత్యానారాయణరెడ్డి, మాజీ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ ఉట్కూరి సైదులు, సర్పంచులు జూలకంటి సుధాకర్‌రెడ్డి, భూక్యా రాజ్యలక్ష్మీ నాగునాయక్, కంచర్ల నిర్మల గోవిందరెడ్డి, జాల మానస జయరాం, పల్లేటినాగయ్య శైలజ, బోయిలకృష్ణ, భిక్షంనాయక్, హాముడా, ఎంపీటీసీలు ధరావత్ సుశీలసాగర్, బుజ్జి ఖాశీంనాయక్, బోడపట్ల సునీత శ్రీను,పుట్ట గురువేందర్, అనిల్‌నాయక్ పాల్గొన్నారు.

ఆత్మకూర్‌ఎస్: మండలంలోని నెమ్మికల్ దండు మైసమ్మ ఆలయంలో బీఆర్ఎస్ నాయకులు ప్రత్యేకపూజలు నిర్వహించారు.కేక్ కట్ చేసి పంచారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు తూడినర్సింహారావు, ఎంపీపీ మర్ల స్వర్ణలత, జిల్లా నాయకులు మర్ల చంద్రారెడ్డి, ఏఎంసీ వైస్‌చైర్మెన్ ముద్దం కృష్ణారెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ కొనతం సత్యానారాయణరెడ్డి, వైస్‌చైర్మెన్ బోల్లె జానయ్య, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి బత్తులప్రసాద్, సర్పంచులు తంగెళ్ల వీరారెడ్డి, ఎంపీటీసీలు మిర్యాల వెంకటరెడ్డి, ముత్తయ్య, సత్యానారాయణరెడ్డి, బ్రహ్మాం, గుణగంటి భిక్షం, ఇరుగు మధు, గొపగాని మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల: పట్టణంలోని చౌరస్తాలో మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ చల్లా శ్రీలతరెడ్డి ఆధ్వర్యంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు.కేక్ కట్ చేసి పంచారు.అన్నదానం నిర్వహించారు.హాస్పిటల్‌లో రోగులకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ట పట్టణ కార్యదర్శి చిత్తలూరి సైదులు, మున్సిపల్ చైర్మెన్ చందమల్ల జయబాబు, డీసీసీబీ చైర్మెన్ దొండపాటి అప్పిరెడ్డి, మత్స్య శాఖ చైర్మెన్ యామిని వీరయ్య,4వ వార్డు కౌన్సిల్ షేక్‌భాషా, వల్లంశట్ల రమేష్ బాబు, కొనతం ఆదిరెడ్డి, ఆకారపు వెంకటేశ్వర్లు, బొడ్డుపల్లి సుందరయ్య, కుంకుమ శ్రీను, ఇంజమూరి రాములు, ఇంజమూరి సైదులు, రామి రెడ్డి, లుకాస్,సులువ యాదగిరి,కట్టా వెంకట్ రెడ్డి,జెట్టి వెంకన్న, ఎండి అప్సర్,గంట సైదులు పాల్గొన్నారు.

అదేవిధంగా మండలంలోని దిర్శించర్లలో ఎంపీటీసీ, వైస్‌ఎంపీపీ తాళ్లూరి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. కోదండ రామాలయంలో , రామలింగేశ్వరస్వామి దేవాల యంలో, పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాల యంలో ప్రత్యేక పూజలు చేసి కేక్ కట్ చేసి ఘనంగా జరిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాగంటి మాధవి సైదులు,బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు కొర్ర పిడత. సైదులు గ్రామ టిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మిడతపల్లి శీను,గ్రామ సీనియర్ నాయకులు జగన్నాధచారి,కర్ణ. నాగిరెడ్డి, పంగ నాగరాజు, పంగ శీను,



మోతెలో...



సూర్యాపేటలో...

వాసికర్ల.నర్సయ్య సైదులు, పర్తనపోయిన నాగరాజు, మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఫత్తేపురం వెంకటేశ్వర్లు, వార్డు మెంబర్ అంజమ్మ, పెంచికల్ దిన పీఏసీఎస్ చైర్మన్ శాఖమూరి శ్రీకాంత్, డీలర్స్ డివిజన్ అధ్యక్షుడు కర్ణం పాండయ్య, మండల పార్టీ ఉపాధ్యక్షులు ఆకుల జగతయ్య గౌడ్, పెద్దపంగా ఎలిషా పాల్గొన్నారు.

తిరుమలగిరి :పట్టణంలోని క్రాస్ రోడ్డు చౌరస్తాలో కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలను ఎమ్మెల్యే గాదరికిశోర్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్‌రెడ్డి, మార్కెట్ చైర్మెన్ కొమ్మినేని స్రవంతి సతీష్, ఎంపీపీ నెమరు గొమ్ముల, స్నేహలత సురేందర్‌రావు, జెడ్పీటీసీ దూపటి అంజలిరవీందర్, పీఏసీఎస్ చైర్మెన్ పాలెపు చంద్రశేఖర్, కౌన్సిలర్లు బత్తుల శ్రీనివాస్,శాగంటి అనసూయ రాములు, పత్తేపురం సరిత, గిలకత్తుల ప్రియలత రాముగౌడ్, నాయకులు బానోత్ యాకూబ్, బొడ్డుసైదులు, తెడ్డు భాస్కర్,బర్ల వెంకన్న,దాచేపల్లి వెంకన్న, వేల్పుల లింగయ్య, వజ్జే శంకర్,వేణు గోపాల్‌రెడ్డి, కందుకూరు లక్ష్మయ్య,సందీప్‌నేత, కందుకూరిబాబు,రవీందర్,షకీల్, కిషోర్‌రెడ్డి, మధు,జగన్,జెర్రిపోతుల బాబు ,వీరేష్,అడ్డబొట్టు చారి,అంజయ్య, శ్రీను శంకర్, సోమల్లు తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట :జిల్లా కేంద్రంలో విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి పాలనలో గతంలో ఎన్నడూ లేని విధంగా కనివిని ఎరుగని రీతిలో అభివృద్ధి జరుగుతుందని 45 వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ అన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా శుక్రవారం స్థానిక మెయిన్‌రోడ్‌లోని పూలసెంటర్‌లో గల మెయిన్ రోడ్ వ్యాపారుల ఆధ్వర్యంలో కేక్ కట్



కోదాడలో...

చేసి సీఎం కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మంత్రి జగదీశ్‌రెడ్డి చేస్తున్న పట్టణ అభివృద్ధికి మెయిన్‌రోడ్ వ్యాపారులు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో వ్యాపారులు నవీన్, రఘు, మోహన్, రోహిత్, ప్రశాంత్, లక్ష్మినారాయణ, ఉపేందర్, నాగరాజు,సురేష్, సాయిచరణ్, రాము, కృష్ణమూర్తి, భాస్కర్, సుధాకర్, మనోహర్, నర్సింహరావు, సూరిబాబు, కృష్ణారావు, కల్యాణి, మంగ, నూకల వెంకట రెడ్డి, బెజగం ఫణి, జూలకంటి నాగరాజు, కస్తూరి నవీన్, కుక్కడపు సాలయ్య, భిక్షం, సందీప్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

కోదాడరూరల్ :పట్టణంలోని ప్రభుత్వాస్పత్రిలో బాలింతలకు కేసీఆర్ జన్మదినం సందర్భంగా మాజీ శాసనసభ్యులు వేనేపల్లి చందర్‌రావు,భారత రాష్ట్ర సమితి నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జి కన్మంతరెడ్డిశశిధర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు.మాజీ ఎమ్మెల్యే చందర్‌రావు నివాసంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డీసీసీబీ జిల్లా మాజీ అధ్యక్షులు ముత్తవరం పాండురంగారావు, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎర్నేని వెంకటరత్నంబాబు, కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ, బీఆర్ఎస్ నాయకులు గరినే కోటేశ్వ రరావు, చిలుకూరు జెడ్పీటీసీ బొలిశెట్టి శిరీష నాగేంద్ర బాబు, అనంతగిరి జెడ్పీటీసీ కొణతం ఉమాశ్రీని వాసరెడ్డి, చిలుకూరు ఎంపీపీ బండ్ల ప్రశాంతి కోటయ్య, చిలుకూరు మాజీ జెడ్పీటీసీ పుల్లూరి అచ్చయ్య, కౌన్సి లర్లు పెండెం వెంకటేశ్వర్లు, గుండపనేని నాగేశ్వ రరావు, స్వామినాయక్, తీపిరిశెట్టి రాజు, మండల సైదులు, మైనార్టీ నాయకులు బషీరుద్దీన్, వేనేపల్లి శ్రీనివాసరావు, దున్న ప్రవీణ్, రాము, సుధాకర్ పాల్గొన్నారు.

అదేవిధంగా పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు ఎమ్మెల్యే బొల్లంమలయ్యయాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేక్ కట్ చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి తమ్మర బ్రిడ్జి వద్ద రోడ్డుకి ఇరువైపులా మొక్కలు నాటారు. అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు.అనంతరం కోదాడ మార్కెట్ కార్యాలయం వద్ద పేదలకు పెద్ద ఎత్తున అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చందు నాగేశ్వరరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ వెంపటి పద్మ మధు సూదన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సత్యబాబు, తుమ్మలపల్లి భాస్కర్, ప్రసాద్‌రెడ్డి, కౌన్సిలర్లు కల్లూరి పద్మజ,కందుల చంద్రశేఖర్, ఒంటిపులి రమా శ్రీనివాస్,మామిడి రామారావు, చంద్రావు, డాక్టర్ బ్రహ్మం, రోజా రమణి, కట్టబోయిన జ్యోతిశ్రీనివాస్, కోట మధు, మైస రమేష్, ఖాజా, ఖదీర్,సాధిక్,గుండెల సూర్యానారాయణ,మేదర లలిత, నాయకులు నీలా సత్యనారాయణ, నవీన్‌రెడ్డి, సంపేట ఉపేందర్, ఇమ్రాన్‌ఖాన్,బత్తుల ఉపేందర్, రాయపూడి వెంకటనారాయణ,కోదాటి కృష్ణయ్య, కనగల శ్రీధర్ పాల్గొన్నారు.

సీసీ రోడ్ల నిర్మాణ పనులను మార్చి 23 లోగా పూర్తి చేయాలి

నవతెలంగాణ- భువనగిరిరూరల్

సీసీ రోడ్ల నిర్మాణ పనులు వచ్చే మార్చి 23 లోగా పూర్తి చేయాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారి పంచాయతీరాజ్ ఇంజనీర్లను ఆదేశించారు.శుక్రవారం ఆయన పనులపై సమీక్షిస్తూ, సీసీ రోడ్లు నాణ్యతతో వచ్చే మార్చి 23 లోగా పనులు పూర్తి చేయాలని, పూర్తి అయిన పనులకు వెంటనే బిల్స్ అప్లోడ్ చేయాలని ఆదేశించారు. మన ఊరు మనబడి కార్యక్రమంలో చేపట్టిన పాఠశాల పనులు, గ్రామ పంచాయతీల పనులకు సంబంధించిన సకాలంలో పనులు పూర్తిచేసి అప్లోడ్ చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మందడి ఉపేందర్ రెడ్డి, పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు, డివిజనల్ ఇంజనీర్లు గిరిధర్, హేమంత్, బాలచందర్ పాల్గొన్నారు.

కంటి వెలుగు తనిఖీ

నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి మండలం తుక్క పురం గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డా ప్రశాంత్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. క్యాంపు నిర్వహణ క్యాంపు పనితీరును పరిశీలించారు. అందత్య నివారణకై ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కంటి వెలుగు వైద్యాధికారి డాక్టర్ కాంచన, , పర్యవేక్షకులు నవీన్ , సురేష్ ,కస్తూరి,సబితా,సాయి ప్రసన్న,సుగుణ , ఆశ కార్యకర్తలు పద్మ,మంగమ్మ,లూథియా,పుష్ప, రామ తార పాల్గొన్నారు.

భువనగిరి ఖిల్లాను సందర్శించిన సిద్దిపేటజిల్లా విద్యార్థులు, విదేశీయులు

నవతెలంగాణ- భువనగిరిరూరల్

సిద్దిపేట జిల్లాకు చెందిన వేద ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థిని విద్యార్థులు 123 మంది, మేడ్చల్ జిల్లాకు చెందిన విద్యాజ్యోతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు 45 మంది, విజ్ఞాన విహారయాత్రలో భాగంగా భువనగిరి ఖిల్లాను సందర్శించినట్టు గైడర్ ఆవుల వినోద్ కుమార్ తెలిపారు. జర్మనీ దేశానికి చెందిన బ్లూ జాన్, ఎలిజిబెత్, విదేశీ పర్యటకులు కూడా సందర్శించారు. సందర్శనలో భాగంగా కిలాని అభివృద్ధి చేసి పర్యాటకులకు వసతి సౌకర్యాలు కల్పిస్తే ప్రపంచం లోనే అతిపెద్ద టూరిస్ట్ పాయింట్ గా భువనగిరి ఖిల్లా పేరు ప్రఖ్యాతలు సంపాదిస్తుందని వారు పేర్కొన్నారు. రెండు పాఠశాలలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు భువనగిరి ఖిల్లా ను మొత్తాన్ని సందర్శించి గైడ్ వినోద్ ద్వారా ఖిలా చరిత్రను తెలుసుకున్నారు. ఈ పర్యటనలో ఆయా పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు సంతోష్ శోభారాణి మంగ అనిత అనిల్ భాస్కర్ కృష్ణవేణి హిందుస్థాన్ స్కౌట్ అండ్ గైడ్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

వెంకట్ రెడ్డి పై దాడికి ఖండన

నవతెలంగాణ-ఆలేరురూరల్

శాలిగౌరారం మండలం ఇటుకుల పాడు గ్రామంలో ఓ కార్యక్రమానికి హాజరైన భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి రోడ్డు బాగాలేదని చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ పార్టీ నాయకులు చేసినటువంటి దాడిని ఖండిస్తున్నామని ఎంపీపీ గంధమల్ల అశోక్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం మంత్రి పదవి సైతం వదులుకున్న వ్యక్తి హమారా నిరాహార దీక్ష చేసినటువంటి వ్యక్తిని బీఆర్ఎస్ పార్టీ నాయకులు కోమిటి రెడ్డి పై దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. .ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు వెంకటేశ్వరరాజు, ఎంపీటీసీలు ఆరే ప్రశాంత్, బత్తుల నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

గ్రామ సిబ్బంది జీతాలివ్వాలని వినతి

నవతెలంగాణ- అడ్డగూడూర్



నాలుగు నెలల నుండి జీతాలు రావడం లేదని జీతాలు కోరుతూ అడ్డగూడూరు గ్రామ పంచాయతీ కార్మికులు శుక్రవారం ఎంపీడీవో కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగు నెలల నుండి జీతాలు రాక చాలా ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. చాలీ చాలని జీతాలతో జీవితాలు గడుపుతున్నామన్నారు. నెలకు రూ.20వేల వేతమివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం.వీరస్వామి , అంజయ్య , విక్రమ్, ఎల్లమ్మ , ఎల్లయ్య , శోభ, సిహెచ్ కుమార్ , ఎం మల్లయ్య , పరుశరాములు , నరసయ్య , సోమయ్య , యాదగిరి, రజిత పాల్గొన్నారు.

అప్రకటిత కరెంటు కోతలు నివారించాలి

నవతెలంగాణ-గుండాల

మండలంలో అప్రకటిత కరెంటు కోతలు నివారించాలని సీపీఐ(ఎం) గుండాల మండల కార్యదర్శి మద్దెపురం రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం ప్రకటనలో కోరారు. అసెంబ్లీ శాసనసభ సమావేశాల్లో వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంటు ఇస్తున్నామని చెబుతున్న రాష్ట్ర సర్కారు మండలంలో కనీసం ఏడు గంటల త్రీ ఫేజ్ కరెంటు కూడా ఇవ్వడం లేదని పేర్కొన్నారు. బుజిలాపురం- కొలనుపాక లైన్ల ద్వారా కరెంటు సరఫరా సక్రమంగా రాక బ్రేక్ డౌన్ మరమ్మత్తుల పేరుతో గంటలు తరబడి కరెంటు కోతల వల్ల యాసంగి పంట వరి పంట చిరుపొట్ట దశలో రాక వరి పొలాలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రకటన విడుదలచేసిన వారిలో మండల నాయకులు పోతరబోయిన సత్యనారాయణ,పెద్ద పడిశాల మాజీ ఉప సర్పంచ్ అంజయ్య,దార సైదులు తదితరులు ఉన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ -ఆత్మకూర్ఎం

మండలంలోని రాఘవాపురం గ్రామపంచాయతీలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుడు కూరెల్ల నర్సంహ్మా శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మండలంలోని కూరెళ్ళ గ్రామ సర్పంచ్ భాషబోయిన ఉప్పలయ్య మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిరూ. 5వేల ఆర్థిక సాయం ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖఅధ్యక్షులు దొండ పురుషోత్తం రెడ్డి, పి ఎ సి ఎస్ డైరెక్టర్ కూరెళ్ల శ్రీరాములు నాయకులు గణేష్ సత్యనారాయణ పాల్గొన్నారు.

మహాశివరాత్రికి ఏర్పాట్లు

ఆలేరుటౌన్ : మండల కేంద్రంలో శనివారం మహా శివరాత్రి పర్వదినం వేడుకలను పురస్కరించుకొని నిర్వాహకులు శివాలయాలు అందంగా ముస్తాబు చేశారు. ఆలయాలకు పెయింట్ వేయడంతో పాటు లైటింగ్ ఏర్పాటు చేశారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయ ప్రాంగణంలో చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు.

బీటీ రోడ్ల పనులకు ప్రభుత్వ విప్ సునీత శంకుస్థాపన

నవతెలంగాణ- యాదగిరిగుట్టరూరల్



మండలంలోని వంగపల్లిలో శుక్రవారం నాడు వంగపల్లి నుండి కప్రాయపల్లి వరకు రూ.5.52 కోట్ల వ్యయంతో బీటీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి, ఈ కార్యక్రమంలో ఎంపీపీ చీర శ్రీశైలం, జడ్పిటిసిలు తోటకూర అనురాధ పల్లా వెంకటరెడ్డి, సర్పంచులు కానుగు కవితా బాలరాజ్, తోటకూర బీరయ్య, ఆరే స్వరూప మల్లేష్, వంగపల్లి ఉప సర్పంచ్ రేపాక స్వామి పాలకవర్గం, ఎంపిటిసి రేపాక మౌనిక, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కర్రే వెంకటయ్య, రైతుబంధు సమితి జిల్లా డైరెక్టర్ మిట్ట వెంకటయ్య, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమీద రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

ఇన్సూరెన్స్ చెక్కుల పంపిణీ

ఆలేరు నియోజకవర్గం వంగపల్లి గ్రామంలో ఈరోజు కేసీఆర్ జన్మదినం సందర్భంగా భారత రాష్ట్ర సమితి తరపున వివిధ కారణాలతో మరణించిన బీఆర్ఎస్ కుటుంబ సభ్యులకు శుక్రవారం ప్రభుత్వ విప్ , ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి 2 లక్షల రూపాయల చొప్పున పార్టీ ఇన్సూరెన్స్ చెక్కులను అందజేశారు. యాదగిరిగుట్ట మండలం యాదగిరి పల్లి బొల్లారం మహేందర్ రోడ్డు ప్రమాదంలో చనిపోగా వారి కుటుంబానికి బొల్లారం లక్ష్మికి, సుంకి ఉపేందర్ రోడ్డు ప్రమాదంలో మరణించగా సుంకి స్వాతికి, గౌరాయిపల్లి గ్రామంకొండ భూపతి రాజు మరణించగా భార్య కొండ లలితకి, మోట కొండూరు మండలం గిరిబోయిన గూడెంకు చెందిన కీసరి మల్లారెడ్డి భార్య పద్మకి , ఆత్మకూరు మండలం రాయిపల్లి గ్రామం పంజాల వెంకటయ్య భార్య అంజలి పద్మలకు చెక్కులను అందజేసినట్టు ఆమె తెలిపారు.

పోచంపల్లి జలాల్పూర్ పార్కుల పరిశీలన

నవతెలంగాణ- భువనగిరి రూరల్



పోచంపల్లి జలాల్ పూర్ లేక్ వ్యూ పార్క్ నిర్వహణ కోసం ఏజెన్సీని నియమించాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు దీపక్ తివారీ ఆదేశించారు.శుక్రవారం ఆయన లేక్ వ్యూ పార్క్ సుందరీకరణ పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. యోగా పాయింట్లో వున్న గౌతమ బుద్ధ విగ్రహ ప్రత్యేక ఆకర్షణగా ఉందన్నారు. ప్రపంచ పర్యాటక కేంద్రంగా గుర్తింపు పొందిన పోచంపల్లికి పర్యాటకులు వస్తున్నందున పార్క్ ను ప్రారంభించేందుకు పూర్తి హంగులతో సిద్ధం చేయాలని చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రజిత మల్లారెడ్డి, ఎంపీటీసీ పాక వెంకటేశ్ యాదవ్, గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

వాటర్ ఫిల్టర్ ప్రారంభం

నవతెలంగాణ- భువనగిరిరూరల్

భువనగిరి అనంతారం గ్రామంలో ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్,జెడ్పీటీసీ సుబ్బురు బీరు మల్లయ్య, ఎంపీటీసీ ఫోరం అధ్యక్షుడు సామల వెంకటేశం లు శుక్రవారం నూతన వాటర్ ఫిల్టర్ ను రూ.3లక్షల 50 వేల రూపాయలతో ప్రారంభించారు. అనంతరం ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు సామల వెంకటేశం ఇంటింటికి వాటర్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్క ఇంటికి ఉచితంగా రోజుకు రెండు క్యాన్లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జనగాం పాండు, పిఎసిఎస్ చైర్మన్ నోముల పరమేశ్వర్ రెడ్డి, సర్పంచి చిందం మల్లికార్జున్, మండల రైతు సమన్వయ కమిటీ కోఆర్డినేటర్ కంచి మల్లయ్య, ముత్తిరెడ్డిగూడెం ఎంపీటీసీ రాంపల్లి కృష్ణ , తాజ్ పూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు రేకల శ్రీనివాస్ , మాజీ గ్రామ సర్పంచ్ పల్లెపాటి హరిబాబు, మాజీ ఎంపీటీసీ శంకరయ్య , సింగిల్ విండో డైరెక్టర్ సురేందర్ రెడ్డి , గ్రామ వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపై కర్రకు క్లాత్ కట్టి ప్రమాద సూచిక ఏర్పాటు

నవతెలంగాణ -ఆలేరుటౌన్

మండలకేంద్రంలోని ఆలేరు జీడికల్ రోడ్డుపై అచ్చం సినిమాలోని దృశ్యం లాగానే రోడ్డుపై గోతి పడగా ప్రమాదాల నివారణ కోసం పట్టణానికి చెందిన బందెల సుభాష్ శుక్రవారం కర్రకు ఎర్రబట్ట గట్టి ప్రమాద సూచిక ఏర్పాటు చేశారు.వెంటనే ఆర్ అండ్ బి అధికారులు గుంతను పూడ్చి ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

కిష్టయ్య కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే

నవతెలంగాణ -అడ్డగూడూరు

మండల పరిధిలోని బొడ్డుగూడెం గ్రామంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎలుక కిష్టయ్య ఇటీవల గుండెపోటుతో మృతిచెందాడు. తుంగతుర్తి శాసన సభ్యులు ఎమ్మెల్యే డాక్టర్ గాధరి కిషోర్ కుమార్ శుక్రవారం మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబానికి రూ.50వేల ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట ఎంపీపీ దర్శనాల అంజయ్య ,జెడ్పిటిసి శ్రీరాముల జ్యోతి అయోధ్య, పి ఏ సి ఎస్ ఛైర్మెన్ పొన్నాల వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి,వార్డు సభ్యులు ,నాయకులు వెంపల్ల నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'బలవంతంగా కండువాలు కప్పుతున్నారు'

నవాలంగాణ-బొమ్మలరామరం

ఆలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ప్రజాదరణ చూసి ఓరువలేక ఓడిపోదామని, భయంతో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు. దళిత బంధు ఇస్తామని పిలిపించుకొని బలవంతంగా గొంగడి సునీత మహేందర్ రెడ్డి కండువాలు కపుతున్నారని కాంగ్రెస్ ఆలేరు నియోజకవర్గ అధ్యక్షుడు జూపల్లి శ్రీకాంత్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ..దళిత బంధు ఇస్తామని పిలిపించుకొని బలవంతంగా గొంగడి సునీత మహేందర్ రెడ్డి కండువాలు కపుతున్నారని పేర్కొన్నారు.. ఆలేరు నియోజకవర్గం అభివృద్ధి మీద ప్రజల మీద చూపించాలన్నారు.

ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-మోత్కూరు

సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను శుక్రవారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సమీకృత మార్కెట్ ఆవరణలో నాయకలు,ప్రజాప్రతినిధులు మొక్కలు నాటారు. స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్య సిబ్బంది మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి, మార్కెట్ చైర్మన్ కొణతం యాకూబ్ రెడ్డి, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు కొండా సోంమల్లు, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు బొడ్డుపల్లి కల్యాణ్ చక్రవర్తి, ప్రధానకార్యదర్శి గజ్జి మల్లేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, కౌన్సిలర్లు పురుగులవెంకన్న, మలిపెద్ది రజిత, లెంకల సుజాత, దబ్బెటి విజయ, వనం స్వామి తదితరులు పాల్గొన్నారు.





అడ్డగుడూర్ : మండల కేంద్రంలో తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం బి.ఆర్.ఎస్. మండల పార్టీ అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కేకు కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. తదనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు నాలుగు రకాల పండ్లను అందజేశారు.అనంతరం మండల పార్టీ అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, జెడ్పీటీసీ శ్రీరాముల జ్యోతిఅయోధ్యలు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో యంపిపి దర్శనాల అంజయ్య ,మాజీ డైరెక్టర్ పూలపెల్లి జనార్ధన్ రెడ్డి, స్థానిక సర్పంచ్ బాలెంల త్రివేణిదుర్గయ్య, పట్టణశాఖ అధ్యక్షులు నాగులపెల్లి దేవగిరి, నియోజకవర్గ నాయకులు పరమేష్ గూడెపు, బిఆర్ఎస్వీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బాలెంల అరవింద్ ,బిసి సెల్ మండల అధ్యక్షులు సైదులు,సర్పంచ్ కమ్మంపాటి పరమేష్, మండల నాయకులు, బాలెంల విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

ఇటుక బట్టీల్లో పనిచేసే పిల్లల్ని అంగన్వాడీ కేంద్రాల్లో నమోదు చేసుకోవాలి

నవతెలంగాణ-మిర్యాలగూడరూరల్

ఇటుక బట్టీల్లో పనిచేసే పిల్లల వివరాలను అంగన్వాడీ కేంద్రాలు నమోదు చేయాలని ఐసీడీఎస్ సీడీపీఓ మమత అన్నారు.శుక్రవారం ఐసీడీఎస్ మిర్యాలగూడ ప్రాజెక్టు పరిధిలో గల అన్నారం, కొత్తూరు గ్రామ శివారులో ఇటుక బట్టీలను సందర్శించి అక్కడ పనిచేస్తున్న కూలీలను వివరాలు అడిగి తెలుసుకున్నారు.పని చేసే కూలీల ఏడు నుంచి ఐదు సంవత్సరాల లోపు పిల్లలను గుర్తించి వారిని కొత్తూరు అంగన్వాడీ కేంద్రాల్లో నమోదు చేసుకోవాల్సిందిగా సూచించారు.అదేవిధంగా పిల్లలకు మంచి పోషకాహారం అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సుశీల, బ్లాక్ కోఆర్డినేటర్ కవిత, అంగన్వాడీ టీచర్ శారద, తదితరులు పాల్గొన్నారు.





స్టడీ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-మర్రిగూడ

పీఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు పంపిణీ చేస్తున్న స్టడీ మెటీరియల్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ జే. వెంకటేశ్వరరావు అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పీఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు.అనంతరం ఎంపీడీఓ, పాఠశాల హెచ్ఎం భిక్షమయ్యలు కలిసి పీఆర్ఆర్ ఫౌండేషన్ ఫౌండర్ చెల్లం పాండురంగారావును సన్మానించారు.ఈ కార్యక్రమంలో తమ్మడపల్లి పంచాయతీ కార్యదర్శి శిరీష, ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు ఆకుల రఘుమయ్య, రమేష్, యాదయ్య, ఉపాధ్యాయులు, సులేమాన్, సుందరయ్య, మంజుశ్రీ, కృష్ణారెడ్డి, సీనయ్య, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

న్యూకిడ్స్ పబ్లిక్ స్కూల్‌లో స్వపరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-నాగార్జునసాగర్

హిల్‌కాలనీ న్యూ కిడ్స్ పబ్లిక్ స్కూల్‌లో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు.ఈ సందర్భంగా హెచ్ఎంగా మహేంద్ర కిరణ్, కరస్పాండెంట్‌గా లక్ష్మీనర్సింహ, కలెక్టర్‌గా ఆరిఫా, డీఈఓగా జ్ఞానేశ్వరి, ఎంఈఓగా మేఘన, ఎంఈఓగా సోనియా, మున్సిపల్ చైర్మన్ గా వినోద్ కుమార్ లు బాధ్యతలను నిర్వర్తించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ నరసింహ, హెచ్ఎం రామకృష్ణ, ఉపాధ్యాయినీలు రజియా, ఉష, మంగాదేవి ,హుస్సేన్‌బి,నాగమణి,వసంత, మల్లికా,హారిక, విజయ్, ఈదయ్య, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో గుడిసె దగ్ధం

నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రమాదవశాత్తు విద్యుద్ఘాతమై పూరి గుడిసె దగ్ధమైన సంఘటన శుక్రవారం పట్టణంలోని హనుమాన్‌పేటలో చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... మారయ్య కొన్నేండ్ల నుండి హనుమాన్‌పేటలో పూరి గుడిసెలో నివాసం ఉంటున్నాడు.మధ్యాహ్నం ఇంట్లో ఎవరు లేని సమయంలో షార్ట్ సర్క్యూట్‌కు గురై ఇంట్లో ఉన్న రూ.4 లక్షల విలువ గల వస్తువులు, విద్యార్థుల సర్టిఫికెట్లు కాలిబూడిదయ్యాయి.తనను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని బాధితుడు కోరుతున్నారు.

మహిళాకూలీలను ఆదుకోవాలి

మిర్యాలగూడ :యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం వద్ద నిన్న జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన నలుగురు మహిళ కూలీలను రాష్ట్ర ప్రభుత్వమే ఆదుకోవాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు.శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.దేవులమ్మ నాగారం గ్రామానికి చెందిన నిరుపేదలైన రెక్కాడితే గాని డొక్కాడని కూలీపని చేసుకునే మహిళా కూలీలు నాగలక్ష్మి,ధనలక్ష్మి, అనసూయ,శిరీష మృతి చెందడం భాదకరమని విచారం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతుల కుటుంబ సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్కరికి రూ. 50 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని కోరారు.బాధిత కుటుంబసభ్యులకు ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

నవచండీ మహాయాగం నిర్వహిస్తున్న ఎంపీపీ దంపతులు

నవతెలంగాణ-నాంపల్లి

లోక కల్యాణార్థమై ఆ జగన్మాత ఆశీస్సులతో శ్రీ మోళ్లూరి నవీన్ శర్మ (శ్రీ రేణుక రాజరాజేశ్వరి పీఠం సాగర్ కాంప్లెక్స్) ఆధ్వర్యంలో ఎంపీపీ ఏడుదోడ్ల శ్వేతా రవీందర్‌రెడ్డి దంపతులు నిర్వహిస్తున్న మన్యు రుద్ర సహిత నవచండీ మహాయాగం సాగర్ కాంప్లెక్స్ హైదరాబాద్‌లో శుక్రవారం ప్రారంభమైంది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లోక కల్యాణార్థమై జరుగుతున్న ఈ యాగాన్ని భక్తులు అధిక సంఖ్యలో దర్శించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలన్నారు. మూడేండ్లుగా ఇలాంటి యాగాలు చేయడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

రోగులకు పండ్లు పంపిణీ

మిర్యాలగూడ : సమాచార హక్కు వికాస సమితి వ్యవస్థాపక గౌరవ అధ్యక్షులు .డాక్టర్ కాచం సత్యనారాయణ 54 వ జన్మదినం సందర్భంగా శుక్రవారం పట్టణంలోని ఏరియాస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.జిల్లా ఉపాధ్యక్షులు మహేశ్వరం సతీష్ కుమార్‌సమాచార హక్కు వికాస సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఎర్రమధ కృష్ణారెడ్డి పిలుపు మేరకు ఈ కార్యక్రమం చేపట్టామన్నారు.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, మిర్యాలగూడ మండల అధ్యక్షులు మహ్మద్‌అబ్దుల్ కలీం, మండల జనరల్ సెక్రెటరీ మండలోజు అల్లాచారి, బ్రహ్మాచారి, ఆమట్టి రాము, మేకలమధు పాల్గొన్నారు.



విద్యార్థి స్టెల్లాను అభినందించిన ఎంపీపీ

నవతెలంగాణ- మర్రిగూడ

ఇటీవల వరంగల్ జిల్లాలో నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఆంగ్ల భాష పోటీలో ప్రథమ స్థానం సాధించిన మర్రిగూడ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి విక్టోరియా స్టెల్లాను శుక్రవారం ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి శాలువాతో సన్మానించి అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విక్టోరియా స్టెల్లా ఆంగ్ల భాషలో ప్రథమ స్థానం సాధించి మర్రిగూడ మండలానికి పేరు ప్రఖ్యాతులు తీసుకొచ్చిందన్నారు.ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ చైర్మెన్ దంటు జగదీశ్వర్, వైస్ ఎంపీపీ కట్కూరు వెంకటేశం, రైతుబంధు సమితి కన్వీనర్ బచ్చు రామకృష్ణ, మాజీ ఎంపీపీ అనంతరాజుగౌడ్, ఎఫ్ఎస్‌సీఎస్ చైర్మెన్ బాలం నర్సింహ, సర్పంచ్ నల్ల యాదయ్య, ప్రధానోపాధ్యాయులు భిక్షమయ్య, టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి కే. కృష్ణారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

నవతెలంగాణ-మిర్యాలగూడరూరల్

సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 284వ జయంతి ఉత్సవాలు, భోగ్భండార్ కార్యక్రమంలో భాగంగా సేవాలాల్ జీవిత చరిత్రపై శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల స్థాయిలో విద్యార్థులకు వ్యాసరచన,వక్తృత్వ, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు.ఎంఈఓ బాలాజీ నాయక్ మాట్లాడుతూ బంజారాబిడ్డలు అడవులలో చెట్టుకో, పుట్టకొకరు ఉన్నప్పుడు వారిని ఏకతాటిపై నడిపించి మూఢ ఆచారాల నుండి విడనాడాలని, హిందూ ధర్మాన్ని ప్రబోధించిన యుగ పురుషడు సేవలాల్ మహారాజ్ అని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ.నర్సిరెడ్డి, తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కుర్ర కృష్ణకాంత్‌నాయక్, టీజీయూఎస్ మండల అధ్యక్షులు బాణావత్ స్కైలాబ్‌నాయక్, రాంసింగ్, మోహన్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నూతన దంపతులను ఆశీర్వదించిన జయవీర్‌రెడ్డి

నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని పొట్టేవానితండా గ్రామ మంచాయతీపరిధిలోని రామన్నగూడెంతండాకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు రమావత్ బాసు కుమారుడు అనిల్ వివహా రిసెప్షన్ మండలకేంద్రంలోని మల్లికార్జున ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించారు.శుక్రవారం కాంగ్రెస్ రాష్ట్రయువజన నాయకులు కుందూరు జయవీర్‌రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈయన వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి,ఎంపీటీసీ జ్యోతిక్రిష్ణ,కాంగ్రెస్ హాలియా ఫ్లోర్ లీడర్ చింతలచంద్రారెడ్డి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పగడాల నాగరాజు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుంటుక సైదిరెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ చీనానాయక్,నాగేశ్వర్‌రావు, చల్లా హన్మంత్‌రెడ్డి,ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సీఎం కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు

నవతెలంగాణ-మిర్యాలగూడ

సీఎం కేసీఆర్ 69వ పుట్టినరోజు వేడుకలను మిర్యాలగూడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఎమ్మెల్యే కేక్ కట్ చేసి ప్రజాప్రతినిధులకు తినిపించారు. దీంతో క్యాంపు కార్యాలయంలో పండుగ వాతావరణం నెలకొంది.అనంతరం గ్రీన్ ఇండియా ఛాలెంజ్ బృహత్తర కార్యక్రమంలో భాగంగా క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పలు మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆగ్రోస్ చైర్మెన్ తిప్పన విజయసింహా రెడ్డి, రైతు బంధు సమితిజిల్లాఅధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ తిరునగర్ భార్గవ్, వైస్‌చైర్మెన్ కుర్ర విష్ణు, ఎంపీపీ నూకల సరళహన్మంత్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మెన్ చిట్టిబాబునాయక్, జిల్లా కో-ఆప్షన్ సభ్యులు మోసిన్‌అలీ, డీసీసీబీ చైర్మెన్ బంటు శ్రీను,బీఆర్ఎస్ జిల్లా నాయకులు షేక్ మదార్‌బాబా, బీఆర్ఎస్ పట్టణ ప్రధానకార్యదర్శి పెద్ది శ్రీనివాస్‌గౌడ్, పెండ్యాల పద్మ, నామిరెడ్డి యాదగిరిరెడ్డి, రైతుబంధు సమితి మండలఅధ్యక్షులు గడగోజు ఏడుకొండలు, మట్టపల్లి సైదులుయాదవ్ పాల్గొన్నారు.



మిర్యాలగూడలో...

పెద్దవూర : మండలకేంద్రంలో ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ చెన్నుఅనురాధ సుందర్‌రెడ్డి ఆధ్వర్యంలో సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకు కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టారు.ప్రాథమిక ఆస్పత్రుల్లో రోగులకు పండ్లు, పాలు, రొట్టెలు పంపిణీ చేశారు.అనంతరం ఎంపీడీఓ కార్యాలయం ముందు మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో నర్సింహారావు, సూపరింటెండెంట్ హఫీజ్‌ఖాన్, ఏపీఓ వెంకటేశ్వర్లు,ఎంపీపీ సలహాదారులుచెన్ను సుందర్ రెడ్డి,స్థానిక సర్పంచ్ నడ్డి లింగయ్య, ఎంపీటీసీ పులిమాల కృష్ణారావు,మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు హైమద్‌అలీ,రిటైర్డ్ ఆర్మీ లక్కలింగారెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు శ్రీనివాసచారి,నాయకులు రమావత్ శంకర్,మల్లికార్జున్,నడ్డి లక్ష్మయ్య, మిట్టపల్లి శ్రీను,కిరణ్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా కేసీఆర్, సిద్దార్థ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-మిర్యాలగూడ

సీఎం కేసీఆర్, ఎంబీఆర్ ఫౌండేషన్ చైర్మెన్ నల్లమోతు సిద్ధార్థ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో పట్టణంలోని నవోదయ సైనికస్కూల్‌లో నియోజకవర్గ ఉపాధ్యక్షులు సోమగాని మహేష్‌నాయుడు ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి ఎండీ షోయబ్ మాట్లాడుతూ పేదల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని చెప్పారు.ఈ కార్యక్రమంలో నాయకులు రుకిష్‌నాయుడు,ఎండీ ఇంతియాజ్, హరికృష్ణ, శ్రీకాంత్, పరమేష్, సైదులు, వంశీ విద్యార్థులు పాల్గొన్నారు.

భీమిరెడ్డి నర్సింహ్మారెడ్డి శత జయంతి వారోత్సవాలు జయప్రదం చేయాలి

నవతెలంగాణ-మిర్యాలగూడరూరల్

భీమిరెడ్డి నర్సింహారెడ్డి శత జయంతి వారోత్సవాలను జయప్రదం చేయాలని ఎంసీపీఐయూ కేంద్ర కమిటీ సభ్యులు వరికుప్పల వెంకన్న కోరారు.శుక్రవారం యాద్గార్‌పల్లిలో ఎంసీపీఐయూ జిల్లా కార్యదర్శి వర్గం సమావేశం పోతుగంటి కాశీ అధ్యక్షతన జరగగా ఆయన పాల్గొని మాట్లాడారు.వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వీర పుత్రుడు భీమిరెడ్డి నర్సింహారెడ్డి శత జయంతి వారోత్సవాలు జయప్రదం చేయలన్నారు.కొడుకును వీపున మూతగట్టుకొని ఆయుధం ఒక చేత, అరుణ పతాకమొక చేత ధరించి నిజాం జమానను గడగడలాడించిన విప్లవ నాయకుడు భీమిరెడ్డి నర్సింహ్మారెడ్డి అన్నారు. భీమిరెడ్డి నర్సింహ్మా రెడ్డి వీరతెలంగాణ విప్లవ సింహం అన్నారు. వార్చి 15న భీమిరెడ్డి నర్సింహారెడ్డి శతజయంతి వారోత్సవాలు ముగింపు సభ జయప్రదం చేయాలన్నారు.ఈ సమావేశంలో ఎంసీపీఐయూ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వస్కుల మట్టయ్య, జిల్లా కార్యదర్శి సైదమ్మ, జిల్లా సహాయ కార్యదర్శి గోపి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చంద్రకళ, జ్యోతి, వెంకన్న, మోహన్ నాయక్ పాల్గొన్నారు.

21న జాతీయ సమైక్యత శిబిరానికి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను ఎంపిక

నవతెలంగాణ -నార్కట్‌పల్లి

ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల నైపుణ్యాలు పెంచే దిశగా భారత ప్రభుత్వ క్రీడలు , యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో మార్చ్ 3నుండి9 2023. వరకు వై ఎన్ కాలేజ్ నర్సాపూర్ వెస్ట్ గోదావరి డిస్ట్రిక్ట్ నిర్వహించే జాతీయ సమైక్యత శిబిరానికి-2023 కు ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్ల ఎంపికకు సంబంధించిన నల్లగొండలోని ఎంజీయూ పరిధిలోని ఎన్ ఎస్ ఎస్ యూనిట్ల నుంచి వాలంటీర్ల ఎంపిక ఈనెల 21న నిర్వహించడం జరుగుతుందని ఎన్ ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ పసుపుల మద్దిలేటి ఒక ప్రకటనలో తెలిపారు యూనివర్సిటీలోని ఎన్ఎస్ఎస్ కార్యాలయంలో ఉదయం పది గంటలకు జరిగే ఎంపికకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు విధిగా హాజరుకావాలని సూచించారు. ఈ ఎంపికలో కమ్యూనికేషన్ స్కిల్స్ ఇంగ్లీష్ హిందీ నాయకత్వ లక్షణాలు కల్చరల్ అంశాలలో ప్రతిభ ఉన్న వారికి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు ఉత్తమ ప్రతిభ చూపిన ఇద్దరూ బాలురు ఇద్దరూ బాలికలు జాతీయ సమైక్యత శిబిరానికి పంపించడం జరుగుతుందన్నారు .ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఎంపికకు వచ్చేటప్పుడుస్పెషల్ క్యాంప్ సర్టిఫికెట్ , వాలంటీర్లు చదివే కళాశాల ప్రిన్సిపాల్ తో బోనోఫైడ్ సర్టిఫికెట్ తో పాటు ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ అధికారి ధ్రువీకరణ పత్రం , తల్లిదండ్రుల అనుమతి పత్రం తోపాటు హాజరుకావాలని పేర్కొన్నారు.



విద్యార్థులే ఉపాధ్యాయులు అయిన వేళ

నవతెలంగాణ- నార్కట్‌పల్లి

మండల కేంద్రంలోనికాకతీయ హై స్కూల్ లో శుక్రవారం ఘనంగా స్వపరిపాలనా దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధికారులుగా, ప్రజాప్రతినిధులుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ ముద్దం నరసింహ గౌడ్ మాట్లాడుతూ. స్వపరిపాలనలో నిర్వర్తించిన పదవులను విద్యార్థులు భవిష్యత్తులో కష్టపడి చదివి నిజం చేసుకోవాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రిగా రామ్ చరణ్ రెడ్డి విద్యాశాఖ మంత్రిగా వినీత, హోం శాఖామంత్రిగా విగ్నేష్ , ఎమ్మెల్యేగా బింగి జానకిరామ్ ప్రధానోపాధ్యాయురాలిగా.జెనిగా పల్లవి కరస్పాండెంట్ గా , సాయి శ్రీ, సాయి కార్తీక్, పాత్రలను నిర్వర్తించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ముద్దం స్వప్న నరసింహగౌడ్ ఉపాధ్యాయులు పాశం స్వప్న, రమాదేవి, కళ్యాణి సమీనా లింగస్వామి, రాంబాబు, బింగి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి కొంపెల్లిలో రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

నవతెలంగాణ- మునుగోడు

మండలంలోని కొంపల్లి గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా శ్రీ పార్వతీ రామలింగేశ్వర వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 18 నుండి 22 వ తేదీ వరకు నిర్వహించనున్నారు మండలంలో ఐదు రోజులపాటు జరిగే ఈ బ్రహ్మోత్సవాలకు వేలాదిమంది మండల ప్రజలు హాజరవ్వనున్నారని ఆ గ్రామ సర్పంచ్ జాల వెంకన్న యాదవ్ తెలిపారు. శుక్రవారం బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ జాల వెంకన్న యాదవ్ మాట్లాడుతూ జిల్లాలో ఐదు రోజులపాటు భక్తి గీతాలతో పాటు అన్నదానం , ప్రాచీన సంస్కృతి తలపించే సాంస్కృతిక కార్యక్రమాలతో కన్నుల పండుగ జరుపుకునే ఈ బ్రహ్మోత్సవాలకు వేలాదిమంది తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నమోజు రత్నాచారి , మోగుదాల శంభు లింగం , వీరమల్ల క్రాంతి , జాల మల్లేష్ , వడ్డేపల్లి శంకర్ , మోగుదాల శేఖర్ , ఒగ్గు రామలింగయ్యా , దాం బిక్షం , యాదయ్య జూకంటి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీవో తనిఖీలో పట్టుబడ్డ ఏడు వాహనాలు

నవతెలంగాణ -మునుగోడు

ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి వాహనాన్ని నలుపుతున్న ఏడు వాహనాలను శుక్రవారం ఆర్డీఓ పవన్ కుమార్ మండల కేంద్రంలో తనిఖీలో పట్టుబడ్డాయి ఆ వాహనాలను మునుగోడు పోలీస్ స్టేషన్‌కు అప్పజెప్పారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు నిబంధనాలను ఉల్లంఘించి వాహనాలను నడిపితే ఎంతటి వారనైనా సహించేది లేదని అన్నారు . వాహనాదారులు రోడ్ టాక్స్ , ఫిట్నెస్ , ఇన్సూరెన్స్ , రిజిస్ట్రేషన్ వాహనానికి తప్పనిసరిగా ఉండాలని సూచించారు

కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు

నవతెలంగాణ -నార్కట్‌పల్లి

మండల కేంద్రం లోమాజీ శాసనసభ్యులు వేముల వీరేశం ఆధ్వర్యంలో కెసిఆర్ పుట్టినరోజు వేడుకలు పురస్కరించుకొని శుక్రవారం స్థానిక బస్టాండ్ లో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు సిద్ధగోని స్వామి గౌడ్ అచ్చులు, వేముల నరసింహ, గడ్డం పశుపతి, సత్తయ్య, వెంకన్న పాల్గొన్నారు.

ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలకు 368 మంది గైర్హాజరు

నవతెలంగాణ -నల్లగొండ కలెక్టరేట్

జిల్లావ్యాప్తంగా శుక్రవారం నిర్వహించిన ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలకు 368 మంది విద్యార్థులు గెర్హాజరయ్యారు. ఉదయం 9 గంటల నుండి 12 వరకు నిర్వహించిన ప్రాక్టికల్ పరీక్షలో జనరల్ విద్యార్థులు 87, ఒకేషనల్ విద్యార్థులు 124 మొత్తం 211 మంది విద్యార్థులు గైరు హజరవ్వగా మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు నిర్వహించిన ప్రాక్టికల్ పరీక్షలకు జనరల్ 58 మంది విద్యార్థులు ఒకేషనల్ 99 మంది విద్యార్థులు మొత్తం 157 మంది విద్యార్థులు గైరుహాజరయ్యారు.

ఆరోగ్య తెలంగాణ కేసీఆర్ లక్ష్యం

- ఎంపీపీ సూది రెడ్డి నరేందర్ రెడ్డి

నవతెలంగాణ -నార్కట్‌పల్లి

సంపూర్ణ ఆరోగ్య తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యమని ఎంపీపీ సూది రెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు శుక్రవారం మండలంలోని అక్కనపల్లి నార్కట్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయంలో డయాబెటిక్ బిపి వ్యాధిగ్రస్తులకు ఎన్సిడి మందుల కిట్లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణలో ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి కేసీఆర్ మహిళలకు వృద్ధులకు అనేక రకాల ఆరోగ్యపరంగా కిట్స్ ను అందజేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నార్కట్ పల్లి సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి ఎంపీటీసీలు పుల్లెంల ముత్తయ్య దుబ్బాక పావని శ్రీధర్ బెండల పహాడ్ సర్పంచ్ శేఖర్ రెడ్డి మాంద్ర సర్పంచ్ దొండ సౌమ్య రమేష్ ఎంపిడిఓ యాదగిరి వైద్యులు సారా సుల్తానా, శ్రీనివాస్ క్షేత్రస్థాయి



అధికారి బడుగు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు



మల్లన్న గుడి నిర్మాణానికి శంకు స్థాపన

నవతెలంగాణ- మునుగోడు

మండలంలోని గుండ్లారి గూడెంలో నూతనంగా మల్లన్న గుడి నిర్మాణానికి అవసరమైన మూడు గంటల భూమిని అదే గ్రామానికి చెందిన బొల్లం బిక్షమయ్య దానం చెయ్యగా గుడి నిర్మాణ దాత మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో నిర్మాణం చేయబోయే మల్లన్న గుడి నిర్మాణ పనులను శుక్రవారం బిజెపి రాష్ట్ర నాయకులు వేంరెడ్డి సురేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలు భక్తి భావం పెరిగినప్పుడే ప్రజలలో సేవా భావం పెరుగుతుందని అన్నారు భూమి దానం చేసిన బొల్లం బిక్షమయ్యను అభినందించారు ఈ కార్యక్రమంలో బిజెపి మునుగోడు నియోజకవర్గ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్, బిజెపి నియోజకవర్గ నాయకులు బూడిద లింగయ్య యాదవ్ , మాజీ ఎంపీటీసీలు జిట్టగోని యాదగిరి , పందుల భాస్కర్ , పందుల మల్లేష్ , బేరి కృష్ణయ్య గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

కోమటిరెడ్డి పై దాడిని ఖండిస్తున్నాం

నవతెలంగాణ- చిట్యాల టౌన్

భువనగిరి పార్లమెంటు సభ్యుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి పై గురువారం శాలిగౌరారం మండలం ఇటుకుల పాడు గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని కాంగ్రెస్ మండల అధ్యక్షుడుగుడుపాటి లక్ష్మి నరసింహ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇలాంటి దాడులు ఎన్ని చేసినా కాంగ్రెస్ పార్టీ భయపడదనిపేర్కొన్నారు.



మొక్కలు నాటిన కమిషనర్

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

హరిత శుక్రవారంలో బాగా పట్టణంలోని హైదరాబాద్ రోడ్ లో గల స్వామి వివేకానంద బొమ్మ దగ్గర ఉన్న మీడియన్ ప్లాంటేషన్లో మున్సిపల్ సిబ్బందితో కలిసి మునిసిపల్ కమిషనర్ డాక్టర్ కె.వి రమణాచారి మొక్కలు నాటి నీటిని పట్టారు. పట్టణ ప్రజలు ప్రతి ఒక్కరు తమ పరిసరాలలోని ప్రాంతాలలో మొక్కలు నాటి సంరక్షించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ రాములు, డిఈ అశోక్,వెంకన్న, ఏసిపి నాగిరెడ్డి, ఏఈ దిలీప్, శానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్, హరితహారం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

నవ తెలంగాణ -నార్కట్‌పల్లి

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలైన సంఘటన మండల పరిధిలోని ఏపీ లింగోటం గ్రామ శివారులో విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారి-64పైన శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం విజయవాడకు చెందిన మోహన్, ప్రజ్ఞణ, వైశ్నవి కారు లో హైదరాబాద్ నుంచి స్వగ్రామానికి ప్రయాణమైన్నారు. ఈక్రమంలో ఏపీ.లింగోటంలో చేరుకోగానే వారి వాహనం లారీని వెనుక నుంచి ఢీకొన్నది. ఈ ప్రమాదంలో మోహన్, ప్రజ్ఞణకు స్వల్ప గాయాలైన్నాయి.



ప్రభుత్వ వైఫల్యాలను గడపగడపకు చేరవేయాలి

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

ప్రజల సంక్షేమాన్ని విస్మరిస్తున్న రాష్ట్రంలోని టిఆర్ఎస్, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాల వైఫల్యాలను ప్రతి గడపగడపకు చేరవేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీత రావు పిలుపునిచ్చారు. హాత్ సే హాత్ హాత్ జోడో పాదయాత్ర కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నల్లగొండ జిల్లా కేంద్రానికి వచ్చిన ఆమె నల్లగొండ పట్టణంలోని ఉత్తంకుమార్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. మాజీ ఏఐసిసి అధ్యక్షులు రాహుల్ గాంధీ భారత్ జూడో పాదయాత్ర కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు దిగ్విజయంగా కొనసాగిందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని బి ఆర్ ఎస్ పార్టీ, కేంద్రంలోని బిజెపి లు ప్రజల సంక్షేమం గాలికి వదిలేసి ఇ ష్టారుతిగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి విజయం తధ్యమని అన్నారు. నల్గొండ జిల్లా అధ్యక్షురాలు మాధవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళా కాంగ్రెస్ ఇంచార్జ్ కోఆర్డినేటర్ నీలం పద్మ భాగ్య, మన్మధ, సుజాత, స్వరాజు లక్ష్మి, బుజ్జిభాయ్ పద్మ, సుజాత నారాయణమ్మ, జిల్లా కమిటీ మెంబర్ లు, బ్లాక్ ప్రెసిడెంట్లు, పట్టణ, మండల కమిటీ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.



ఆరెగూడెం పాఠశాలలో స్వపరిపాలనా దినోత్సవం

నవతెలంగాణ -చిట్యాల

చిట్యాల మండలం ఆరెగూడెం గ్రామంలో గల మండల పరిషత్తు ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని జరుపుకున్నారు. విద్యార్థిని దీపిక హెచ్ఎంగా, అలేఖ్య జిల్లా కలెక్టర్ , బి. లక్ష్మి డీఈవోగా, హరీష్ ఎంఈవోగా వ్యవహరించారు. ప్రధానోపాధ్యాయులు కె. ఉదయ్, ఉపాధ్యాయులు పి.సుధాకర్ రెడ్డి, ఎం.హేమలత, ఎన్. విజయ సారథి, జెబున్నీసా బేగం, కె.శ్రీనివాసులు కార్యక్రమంలో పాల్గొని అభినందించారు.